వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 02, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## తాడిచర్ల ఓసిపిని సందర్శించిన జెన్కో సీఎండి సందీప్ కుమార్ సుల్తానియా



16లో..



# సన్నబియ్యం పంపిణీకి మంత్రులు దూరం

భగ్గుమన్న కాంగ్రెస్ కార్యకర్తలు
రాష్ట్రమంతటా పండుగ వాతావరణం
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరంభ శూరత్వం

**హన్మకోండ బ్యూరో, ప్రభాతవార్త :** సన్నబియ్యం పంపిణీ పథకంపై జనంలో మంచి స్పందన ఉన్న మంత్రులు, కీలక పదవులు అనుభవిస్తున్న కాంగ్రెస్ నేతలు తమకేమీ పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి లాంఛనంగా ప్రారంభమైనప్పటి కి ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఎక్కడా పాల్గొనక పోవడం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పొరుగునే ఉన్న నల్గొండ ఉమ్మడి జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో అట్టహాసంగా సన్న పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో మాత్రం మంత్రులతో పాటు నామినేటెడ్ పోస్టులు అనుభవిస్తున్న నేతలు పాల్గొనక పోవడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు నుంచే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్‌లో గత మూడు రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే...! ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు ఖర్చయినప్పటికి ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ప్రారంభించినట్లు చెప్పారు. ఆయా జిల్లాలలో ఉన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు...

2 లో..




## కేసులతో పనేంటీ..?
# దందా నడుపుడే..

2 లో..

**భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా నడిపిస్తున్న రైస్ మిల్లర్‌లు అట్టి మిల్లులపై కేసులు నమోదు అయినా అధికారుల అండదండలతో అక్రమ దందాను యదేచ్చగా సాగిస్తున్నారు. జిల్లాకు చెందిన అధికారుల అండదండలతో 6ఏ కేసులు నమోదు అయిన రైస్‌మిల్లర్‌లు సైతం ఈ దందాను కొనసాగించటం ఆరోపణలకు తావిస్తున్నది. లాభసాటిగా సాగుతున్న వ్యాపారం కావటంతో రైస్ మిల్లర్‌లు ఈ దందాను అధికారులకు పర్సంటేజీలు ఇస్తూ కొనసాగించటం గమనార్హం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 35 రైస్ మిల్లులు ఉండగా ఇప్పటికే పలు రైస్ మిల్లులపై సివిల్ సప్లయి విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 6ఏ కేసులను నమోదు..

అధికారుల అండదండలతోనే....
రేషన్ డీలర్ల దందాకు అధికారుల అండ...?

# సొమ్మొకరిది.. సోకొకరిది..

కేంద్ర ప్రభుత్వం వాటాగా ఇచ్చే సన్న బియ్యం ఐదు కేజీలు...
రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఇచ్చే సన్న బియ్యం కేజీ..
రేషన్ బియ్యం తెలంగాణకు ఇచ్చేది మోడీ ప్రభుత్వమేనన్న బిజెపి అధ్యక్షుడు సిరికొండ బలరాం...



ములుగు జిల్లా ప్రభాత వార్త : గత కొంతకాలంగా ములుగు జిల్లా కమలనాధులు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై,నేతల వ్యవహార శైలిపై తప్పులను ఎత్తిచూపుతూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి ఆహార భద్రత కోసం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సంగతి తెలిసిందే... ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం వాటాగా 5 కేజీల బియ్యం పంపిణీ చేస్తున్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవట్లేదనే అంశంపై బిజెపి నేతలు స్పందించారు. ఈ అంశంపై ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల.కృష్ణాకర్ రావు ఆధ్వర్యంలో ములుగు జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2014 నుండి నేటి వరకు దాదాపుగా 11 సంవత్సరాల కాలం వరకు దారిద్ర రేఖకు దిగిన ఉన్న ప్రజలందరికీ దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని అన్నారు .



2 లో..

# సన్నబియ్యం పంపిణీకి మంత్రులు దూరం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పదవులు అనుభవిస్తున్న వారు పండుగ వాతావరణం తలపించేలా సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించాలని హితబోధ చేశారు. కానీ ఉమ్మడి జిల్లాలో నేతలు ఎవ్వరూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనక పోవడం పట్ల అధికార పార్టీ కింది స్థాయి కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. గతంలో 10 ఏళ్ళు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన మైకుల మోత, నేతల ఉపన్యాసాలు ఆపార్టీ జండాల రెపరేపల నడుమ అట్టహాసంగా సాగించేవారని... మంచి పథకాలు అమలు చేసి కూడా జనంలో ప్రచారం చేసుకోలేక పోతున్నామని కాంగ్రెస్ సీనియర్ నేతలు తప్పుబడుతున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం మధ్యదళారులకు జేబులు నింపేవని.. సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరిన తమ నేతలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అలాగే సివిల్ సప్లై ఉన్నతాధికారులు సైతం మంగళ వారం నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ ఈపథకం ప్రారంభోత్స వం కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులు కోరినప్పటికీ ఉమ్మడి జిల్లాలో ఎవ్వరూ పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ఎంతో గొప్పగా భావించి పంపిణీ చేపట్టింది. జిల్లాలో మంత్రులతో పాటు నలుగురు కార్పోరేషన్ చైర్మన్ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఉండి కూడా పంపిణీ కార్యక్రమం తమకేమీ పట్టనట్లు గా వ్యవహరించడం పట్ల చర్చనీయాంశం అయ్యింది.నేతల మధ్య సఖ్యత లేకపోవడం కాంగ్రెస్ లో ఉండే సహజ గ్రూప్ తగాదాలు వల్ల ఈ కార్యక్రమంలో ఎవ్వరూ హాజరు కాకపోవడం పార్టీ కి అందివచ్చిన ప్రచార అవకాశాన్ని కోల్పోయినట్లిందని అధికార పార్టీ సామాన్య కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# కేసులతో పనేంటీ..? దందా నడుపుడే...

మొదటిపేజీ తరువాయి

చేయటం జరిగింది. అట్టి మిల్లులకు ప్రభుత్వ నిభందనల ప్రకారం ఏడాది పాటు అధికారులు వరి ధాన్యంను ఇవ్వకుండా నిలుపుదల చేయాల్సి ఉంది. కాని భూపాలపల్లి జిల్లా పౌరసరాలశాఖకు చెందిన అధికారులు నిభందనలకు విరుద్ధంగా రికార్డులను మార్చి సీఎంఆర్ ధాన్యంను ఇష్టారాజ్యంగా పంపిణీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇతర ఏ జిల్లాలలో లేని విధంగా జిల్లా అధికారులు ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నప్పటికి జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సైతం స్పందించటం లేదంటే వారికి సైతం అందులో భాగస్వామ్యం ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి. అంతే కాకుండా గత కొద్ది రోజుల నుండి కొన్ని రైస్ మిల్లులకు చెందిన యజమానులు అక్రమంగా రేషన్ బియ్యంను రిసైక్లింగ్ చేస్తున్న క్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేయటం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామంలోని వైష్ణవి ఇండస్ట్రీస్‌లో 32 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పట్టుకొని 6ఏ కేసును హైదరాబాద్‌కు చెందిన విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. పెద్దాపూర్‌కు చెందిన అమ్మ ట్రేడర్ యజమాని నిభందనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడుతున్నారనే కారణంతో 6ఏ కేసును నమోదు చేశారు. రేగొండ మండలంలోని శ్రీనివాస ట్రేడర్స్‌పై సివిల్ సప్లయ్ అధికారులు 6ఏ కేసును నమోదు చేయగా, అదే మండలంలోని భాగిర్థీపేట మండలంలోని దుర్గాభవానీ రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 453 క్వింటాళ్ల బియ్యంను ఈ ఏడాది జనవరి 6న పట్టుకొని 6ఏ కేసు నమోదు చేశారు. జిల్లాలోని పలు రైస్ మిల్లర్‌లు సైతం రీ సైక్లింగ్ దందాను సైతం గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఇంకా మిగిలిన కొన్ని రైస్ మిల్లులలో జిల్లాకు చెందిన పౌరసరఫరాల శాఖకు చెందిన అధికారులు దాడులు నిర్వహించిన క్రమంలో అక్రమాలు బయటపడగా రహస్యంగా రైస్‌మిల్లుల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతే కాకుండా జిల్లాకు చెందిన అధికారులకు తెలంగాణ రాష్ట్ర మంత్రి స్వయానా జిల్లా పర్యటనకు వస్తే ప్రోటోకాల్ పాటించకపోవటం పట్ల ఆ మంత్రి సంబందిత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయటం గమనార్హం.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం...

- 20 ఏళ్ల క్రితమే ప్రభుత్వానికి యూనివర్సిటీ మధ్య భూ బదాలయింపు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్‌లవి ఒకే గొంతుక
- కాంట్రవర్సీ, కన్ఫ్యూజన్‌తో లాభం పొందాలని చూస్తున్నారు
- రాష్ట్ర బిసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 01, ప్రభాతవార్త ః



తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుకుంటున్నట్లు ఆరోపణలు చేస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7 న తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అప్పటి వరకు ఉన్న ముళ్ల కంచెలు తొలగించి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ ఓపెన్ చేసి ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించామని ఎన్నికైన మొదటి నెల నుండి బిఆర్ఎస్, బీజేపీ రెండు కవలల పిల్లల లాగా తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పిల్లి శాపనార్థాలు పెడుతూ ప్రభుత్వం కూలిపోతుందని ప్రభుత్వం సక్సెస్ కావద్దని ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుంకుంటున్నట్టు ఆరోపణలు చేస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థి సంఘం నాయ కుడిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాని 2004 లో పంచనామా చేసి 400 ఎకరాలు యూనివర్సిటీ కి సంబంధం లేదని గోపనపల్లి లో ఆల్టర్నేటివ్ ల్యాండ్ కింద తీసుకోవడం జరిగిందని 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి యూనివర్సిటీ కి మధ్య భూ బదలాయింపు జరిగిందని పొన్నం వివరించారు. కంచే, గోపన పల్లి గ్రామాల పరిసరాల్లో 132 ఎకరాలు ఎన్జీవో లకు కేటాయించడం జరిగిందని బిజెపి బీఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాల్లో అది. కారంలో ఉండి కోర్టులో కేసులు నడుస్తుంటే యూనివర్సిటీకి సంబంధించిన అధికారులు కూడా ఈ స్థలం మాది అని కూడా న్యాయపరమైన పోరాటంలో భాగస్వామ్యం తీసుకోలేదని తెలిపారు. 2004 నుండి న్యాయబద్ధమైన పోరాటం ప్రభుత్వం చేస్తుందని ఈ 400 ఎకరాలు కోర్టు ద్వారా ప్రభుత్వానికి వచ్చిందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఈ భూమికి సంబంధం లేదన్నారు. కెసిఆర్ చేత ప్రతిపాదించబడిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కన్ఫ్యూజన్ ,కాంట్రవర్సీ తో లాభం పొందాలని చూస్తున్నారని మంత్రి ద్వజమెత్తారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ ఒకే గొంతుగా తానా తందన అంటూ విద్యార్థులను రెచ్చ గొడుతూ ప్రభుత్వం తప్పు చేస్తుందని అబద్రతా భావంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. 20 సంవత్సరాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధం లేకుండా ఆ స్థలాన్ని కోర్టులో కొట్లాడి హక్కుగా ప్రభుత్వానికి వచ్చిన భూమిపై ఇప్పుడు యూనివర్సిటీ అధికారులు ఎలా మాట్లాడుతారని ప్రతిపక్షాలు బిఆర్ఎస్, బీజేపీ స్టాండ్ ఏంటని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యాపరంగా అభివృద్ధి చేసే ప్రభుత్వ ఈ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి నుండి మొదలు వైస్ ఛాన్సలర్‌ల నియామకం ఉపాధ్యాయుల నియామకం ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు పాఠశాలల మౌలిక సదుపాయాలు అన్ని రకాల ఏర్పాటుచేసి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తమ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆధానీ అంబానీ పేరు మీద అమ్మేసిన మీరు మాట్లాడు తున్నారా...? బండి సంజయ్ ను అడుగుతున్న అప్రకటిత అభద్రత భావాన్ని సృష్టించడంలో మీరు డాక్టరెట్‌రని ఎమ్మెల్సీ గెలిస్తే కాంగ్రెస్ కి రంజాన్ గిఫ్ట్ ఇచ్చాం అంటున్నారని చల్లని ఓట్లన్నీ మీకు మెజార్టీ రాలేదని పొన్నం పెర్కొన్నారు. దేశంలో ఇన్ని వ్యవస్థలను అమ్మిన మీరు కిషన్ రెడ్డి సౌండ్ సిస్టం కేసీఆర్ దిబిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ని ఎందుకు తొలగించారో చెప్పరు అప్పటి నుండి ఇప్పటి వరకు బిజెపి అధ్యక్ష పదవిని మార్చుకోలేకపోతున్నారని కిషన్ రెడ్డి బిఆర్ఎస్ బినామీ అని ఆరోపించారు. విద్యార్థులు రాజకీయ నాయకుల అంశంలో ప్రేరేపితం కావొద్దని కోరారు. ఐటీ రంగానికి తలమానికంగా మారుతుందని అసలు ఎజెండా, అసలు రహస్యం ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే బీఆర్ఎస్ నాయకుడు రాజపుష్ప, మై హోమ్ రామేశ్వరరావు ఐలాండ్ లు కట్టి రేపు అమ్ముకోవడకుండా ఇబ్బందులు అవుతాయని ఇలా చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఇద్దరు ప్రముఖ బిల్డర్లు వారిద్దరి రియల్ ఎస్టేట్ బిల్డింగులు కాపాడుకోవడానికి దీనిని హిడెన్ ఏజెండాగా బిఆర్ఎస్ బిజెపి చేస్తుందని మంత్రి పొన్నం ఆరోపించారు.

# నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## నర్సింగపూర్‌లో ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రారంభం

చందుర్తి ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్య యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయడం జరిగిందన్నారు.. ఆనాడు ప్రజాపాలన పథకాన్ని కూడా మొట్టమొదలు నర్సింగాపూర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు..గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు విక్రయించే పరిస్థితి ఉండేది అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబి అని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు...దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూమిలేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు... ఎన్ని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని అన్నారు..ఆనాడు స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో 15 వేల గ్రామాల్లో మాత్రమే కరెంటు సదుపాయం ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు ప్రతి ఇంటికి కరెంటును అందించడం జరిగిందని తెలిపారు.. రైతులను రాజుగా చేయాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ప్రారంభించారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు..మన ప్రాంతంలో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల ప్రాంతానికి తీసుకువచ్చి 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని ఆనాటి నుండి గత పాలకులు మన ప్రాంత ప్రాజెక్టులను పడవ పడేలా చేశారని, గతంలో రుద్రం,గి చందుర్తి, ఫాజు ల్ నగర్ ప్రాజెక్టులను 2009 పూర్వమే పూర్తి చేశామని తెలిపారు..మీ దీవెనల వల్ల ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వము వచ్చాక మళ్ళీ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, మర్రిపల్లి రిజర్వాయర్ పనులను ముమ్మరంగా కొనసాగుతున్నయని, సనుగుల దగ్గర లచ్చపేట తండకు వెళ్లే కాలువ పనులు, ఎర్ర చెరువు పటేల్ చెరువు, అసిరెడ్డిపల్లి కొచ్చేరుకు నీటిని తీసుకువచ్చే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు... ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500 కి సిలిండర్, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు...వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానీ మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచుమించు ఎనిమిది మంది మంత్రుల చేతుల మీదుగా 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,జిల్లా పౌరసరరాల అధికారి వసంత లక్ష్మి మ్మ, డీఎం రజిత,మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, తాహసిల్దార్ శ్రీనివాస్, డిటిసిస్ సత్యనారాయణ ,మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, ఆర్ఐ మహేందర్, నాయకులు గొట్టే ప్రభాకర్ ,పులి సత్యం, ముస్కు ముకుంద రెడ్డి,కాసారం శ్రీనివాస్, గంగాధర్, జీవన్ రెడ్డి, గణేష్, రామ్ రెడ్డి, బాణాల రవీందర్ రెడ్డి , ఎగోలపు శ్రీనివాస్, సంత పూరి బాలు దూది శ్రీనివాస్ రెడ్డి, దేవస్వామి, భీమరాజు కనకరాజ్, మట్టిమల్ల రవి మహిళలు పాల్గొన్నారు.

# పేద ప్రజల జీవన మనుగడలో కీలకమైన మార్పులు తేవడమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

పేద ప్రజల జీవన మనుగడలో కీలకమైన మార్పులు తేవడమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఉదారించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేద ప్రజల కోసం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా సంగెం, గీసుగొండ మండలాల్లో మంగళవారం రోజున తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులకు సన్నబియ్యం అందజేశారు. అనంతరం మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నిరుపేద ప్రజల వారి జీవన మనుగడ కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కీలకమైన మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తుందని వారి సంక్షేమం కోసం పెద్దపీట వేసే దిశగా ముందడుగు వేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న తెల్లరేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాలకు నేటి నుండి సన్నబియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణి చేస్తుందని ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రజా ప్రభుత్వం కృషి సల్పుతుందని ఆయన అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో లేని విధంగా మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం బడుగు బలహీణ వర్గాల నిరుపేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చారిత్రాత్మకమైనటువంటి చరిత్ర పుటల్లో నిలిచే విధంగా తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించడం గర్వనీయమని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకాన్ని రాభోయే భవిష్యత్‌లో దీన్ని మార్చే దైర్యం దమ్ము ఘల్లంతయిన ఏ ప్రభుత్వానికి లేదన్నారు. తెల్లరేషన్ ఉన్న ప్రతి కుటుంబానికి కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి తీరుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారంగా మాటను నిలబెట్టుకున్నామని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్‌ఎస్ కుటుంబ పాలనలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చకుండా తుంగలో తొక్కి ఇప్పుడు ప్రజా సంక్షేమానికి పక్కలో బల్లెంలాగా చీడపీడల్లా అడ్డుకుంటున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఇలాంటి ఊకదంపుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన హితువు చెబుతూ మీరు ఎన్ని ఉల్టా పల్టా ప్రచారాలు చేసినా మరో పదేండ్లు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంటూ ప్రజలకు సేవలందిస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. నాడు భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకువచ్చిన గరీబ్‌హటావో అనే నినాదంతో దేశంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రపంచ దేశాల్లో లేనటువంటి విప్లవాత్మకమైన పథకాలు అమలు చేసి పేద ప్రజలకు ఆనాడు జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందని ఆయన నాటి ఇందిరాగాంధీ పాలనను కీర్తించారు. రాభోయే రోజుల్లో రాష్ట్రంలో మహిళా సంఘాలకు స్వయం ఉపాధికోసం పాల డైరిలను ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక కార్యచరణ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుకుంటూ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తుందని రాష్ట్రంలో కుల గణన చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, సామాజిక ఆర్థిక కారాణాలు అసమానాతలు తొలగించి అందరు సమానంగా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవికుమార్, గీసుగొండ మండల తహసీల్దార్ ఎండి.రియాజుద్దిన్, ఎంపిడివో కృష్ణవేణి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగామ రమేష్, చాడ కొమురారెడ్డి, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, మాజి ఎంపిపిలు కందకట్ల కళావతి, బొమ్మగాని సౌందర్య, నాయకులు కందకట్ల నరహరి, మెట్టుపెల్లి రమేష్, పులి సాంబయ్య, విలాసాగరం వెంకటేశ్వర్లు, మాజి జడ్పిటిసి గుగులోతు వీరమ్మ, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, ఆయా గ్రామాల డీలర్లు, తదితర నాయకులు, పాల్గొన్నారు.





## పలు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభం

*పర్వతగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రం సోమారం గ్రామాల్లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని వర్దన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు 'రోటి, కపుడా ఔర్ ముఖాస్' అనేది ఇందిరాగాంధీ నినాదం అదే కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. తెలంగాణలో పేదలకు ఉగాధి బహుమానం సన్న బియ్యం పంపిణి కార్యక్రమన్నారు. వర్దన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పేదల పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పెద్దలు, వర్దన్నపేట శాసన సభ్యులు కేఆర్‌నాగరాజు ఆదేశానుసారం వారు కల్పించిన అవకాశం మేరకు నేడు బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోతు శ్రీనివాస్‌నాయక్, సీనియర్ నాయకులు పిన్నింటి అనిల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## పురుగులమందు తాగి వ్యక్తి మృతి

*బచ్చన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

పురుగులమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఒగ్గు మహేష్(42) గత రెండేళ్ల క్రితం అప్పుచేసి తన కూతురు పెండ్లి చేశాడని, అతనికి ఉన్న ఎకరం భూమిలో బోరు నీరు సరిగా అందక పంట చేతికి అందలేదని, ఈవిషయమై గత నాలుగు నెలలుగా మద్యానికి బానిసైన మహేష్ మనోవేదనకు గురై గతనెల 29 శనివారం మధ్యాహ్నం తన వ్యవసాయ బావివద్ద పురుగుల మందుతాగగా గమనించిన స్థానికులు వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మార్చి 31న సాయంత్రం మృతిచెందినట్లు తెలిపారు. ఈవిషయమై మృతుడి అన్న ఒగ్గు వెంకటేష్ మంగళవారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బచ్చన్నపేట ఎస్ఐ హమీద్ తెలిపారు. కాగా, మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## హెచ్‌సియు విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వ్యతిరేకిస్తూ ఆందోళన బాట పట్టిన ఆ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేసి అరెస్టులు చేయడం అమానుషమని ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ ఆరోపించారు. ఈ చర్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భూములను గత ప్రభుత్వం విక్రయించడాన్ని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వ్యతిరేకించిందని, ఇప్పుడు అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రభుత్వం తిరిగి అదే పనికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈ విషయంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌పార్టీల వైఖరి ఒకటేనని తేలిందన్నారు. ప్రజల ఆస్తులను కాపాడుకోవడానికి ప్రజాందోళనలకు శ్రీకారం చుట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష కమ్యూనిస్టు ప్రజా సంఘాలు హెచ్‌సియు విద్యార్థులకు అండగా ఉన్నందుకు ఆ సంఘాల నాయకులను కూడా అరెస్టు చేయడం సరైందికాదన్నారు.




## మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువు మృతి

### -డాక్టర్లను, నర్సులను సస్పెండ్ చేయాలంటూ నిరసన

*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం అప్పుడే పుట్టిన శిశువు మరణించడంతో కుటుంబ సభ్యులు, సేవాలాల్‌సేన ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం శివారు బట్టుతండాలో బానోత్ జయశ్రీ పురిటినొప్పులు రావడంతో ఆ సమయంలో విదుల్లో ఉన్న వైద్యులు, నర్సులు నిర్లక్ష్యంగా నాలుగు గంటలు ఆలస్యం చేయడంతోనే పుట్టినబాబు చనిపోయాడని ఆరోపించారు. వెంటనే డ్యూటిలో ఉన్న డాక్టర్‌లు, నర్సులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు టౌన్ సిఐ దేవెందర్ బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు. ఈ రాస్తారోకోలో సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ సేవాలాల్ వెంకన్న, మోతిలాల్‌నాయక్, నందులాల్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ బోడ రమేష్‌నాయక్, కుమార్, వీరన్న, బిచ్చు, మంగు, ధర్మా, మహిళలు పాల్గొన్నారు.

## పార్థసారథిని చంపిన గుర్తుతెలియని వ్యక్తులు

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్1,ప్రభాతవార్త:*

మహబూబాబాద్‌లో పార్థసారథి(42) అనే వ్యక్తిని కొంతమంది గుర్తుతెలియని దుండగులు హంతమొందించిన సంఘటన మంగళవారం జిల్లాలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితె మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో శనిగపురం శివారు భజనతండా సమీపంలో తెల్లవారుజామున పార్థసారథి అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు వెంబడించి అతి కిరాతంగా గొడ్డలితో నుదిటిపై నరికి చంపారు. మృతుడు పార్థసారథి జిల్లాలోని దంతాలపల్లి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ఉగాది పండగకు సెలవులు రావడంతో తన స్వస్థలం అయిన భద్రాచలం వెళ్లాడు. మంగళవారం ఉదయం తిరిగి విదులకు హాజరుకావడానికి వస్తున్న క్రమంలో మాటువేసిన దుండగులు శనిగపురం శివారు భజనతండా సమీపంలో అతన్ని తరమడంతో తన ప్రాణాలను రక్షించుకోవడానికి ద్విచక్ర వాహానాన్ని వదిలి ప్రక్కనే ఉన్న తోటలోకి పరుగులు తీయగా దుండగులు అతన్ని వెంబడించి వారి వెంట తెచ్చుకున్న గొడళ్లలతో పార్థసారథిని కీరాతకంగా నరికి హంతమోందించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ డిఎస్పి తిరుపతిరావు, పోలీస్ బృందంతో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుని సోదరి తాటి హేమవరలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు.



# కాటారం వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

### ట్రాన్సజెండర్స్..జిల్లా అధ్యక్షురాలు రూప

కాటారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



బీఆర్ఎస్ శాసనసభ్యులు మొన్న జరిగిన శాసన సభలో చేసిన వేకిలి చేష్టలకు ట్రాన్సజెండర్స్ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రాన్సజెండర్స్ అధ్యక్షురాలు ఏ. రూప మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మా ట్రాన్సజెండర్స్ ను పట్టించుకోలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాజంలో గౌరవంగా బతికేందుకు సహాయపడుతున్నారన్నారు. మాకు హైదరాబాద్ సిటీలో లో ట్రాఫిక్ అసిస్టెంట్స్ గా ఉద్యోగా అవకాశాలు కల్పించారని అలాగే మహాలక్ష్మి ్ర పథకం కింద ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం అనేక విధాలుగా మాకు సహాయపడుతున్న విషయాలను మంత్రివర్యులు శ్రీధర్ బాబు మా ట్రాన్సజెండర్ విషయం ప్రస్తావన తీసుకువచ్చినప్పుడు బీఆర్ఎస్ శాసనసభ్యులు వెకిలి చేష్టలు చేస్తూ నవ్వడం మా యొక్క మనోభావాలు దెబ్బ తీసేయని అన్నారు.బీఆర్ఎస్ శాసనసభ్యులు తక్షణమే ట్రాన్సజెండర్స్ కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని ట్రాన్సజెండర్ జిల్లా అధ్యక్షురాలు రూప తెలిపారు. శాన్విత, ప్రూటీ, నిత్య, శానిష్ఠ,రాస్నా, వారోడిని తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా కోట సమ్మయ్య

మల్హర్ రావు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామంలోని శ్రీ శివ పంచాయతన సహిత భక్త ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ గా కోట సమ్మయ్యను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో సమావేశమైన గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అదేవిధంగాఉపాధ్యక్షులుగా జాలిగాపు రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా రెవెళ్లి లింగయ్య, కోశాధికారి గా సాదుల రామచంద్రం, సంయుక్త కార్యదర్శి గా మంతెన సమ్మయ్య ,కార్యవర్గ సభ్యులు గా లింగన్నపేట మురళి,మేచినేని ఆగరావు, భూక్య రాజు నాయక్,వేల్పుల రవి, బొమ్మకంటి మదుకర్,ఏరువాక ఓదెల్, చింతల మల్లేష్, గుండా నరేష్,దోమల వెంకటస్వామి, చల్లా వెంకటేష్, అటికెటి రమేష్, బొంగురాల సంతోష్, కొట్టూరి శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు ఎన్నుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కురవి,ఏప్రిల్1,ప్రభాతవార్త:

అక్రమ అరెస్టులతో ఉద్యామాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు అన్నారు. హైద్రాబాద్ యూనిర్సిటీ భూముల వేలం సందర్భంగా వేలంపాట ఆపకపోతే సిఎం రేవంత్‌రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించడంతో ఎస్ఎఫ్ఐ నాయకులను డోర్నకల్, కురవి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. ఇది ఒక నియంత చర్య అని, ఇందిరమ్మ రాజ్యం పోలీసులు, బుల్డోజర్ల రాజ్యంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక వీరేందర్, ఉదయ్, మౌలానా, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభం

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విలాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహణ..

మహాదేవపూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో మంగళవారం రోజున స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మరియు క్రీడాకారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. టోర్నమెంట్ ప్రారంభోచ్చవానికి ముఖ్య అతిధిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి (40)టీం లు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న టీం సభ్యులకు జెర్సీలు స్పాన్సర్ చేయడం జరిగింది. అలాగే ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నా టీం సభ్యులకు అన్నదానం కార్యక్రమము కూడా ఈ టోర్నమెంట్ నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలాస్ రావుతో పాటు, వాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అగోతు సుగుణ, మంథని డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మలహార్ మండల అధ్యక్షులు బడితల రాజయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు ఆశ్రర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇజ్జజ్, మాజీ కాళేశ్వరం దేవస్థాన చెర్మన్ వామన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, కాటారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మహాముత్తారం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ఒక వ్యక్తి గత 15 రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోడ నర్సింహాస్వామి(40) అనే వ్యక్తి మద్యానికి బానిసై, కుటుంబ కలహాలతో సమీపంలోని గుర్రాల బాయి గుట్ట వద్ద గల అటవీ పొదల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. గత 15 రోజులుగా వెంకటస్వామి కనబడకపోవడంతో సమీప బంధువుల వద్ద, ఇతర ప్రదేశాల వద్ద వెతికిన కానీ తన ఆచూకీ లభ్యం కాలేదని అన్నారు. కాగా నరసింహస్వామి తరచూ నిత్యం ఇంట్లో మద్యానికి బానిసై గొడవ పడుతూ ఎల్లప్పుడు సుమారు 10 నుంచి 15 రోజుల వరకు ఇంట్లో నుంచి వెళ్లిపోయేవాడని పోలీసులు తెలిపారు. కాగా ఈసారి ఇంట్లో నుండి వెళ్లిపోయిన నరసింహస్వామి తన ఆచూకీ కొరకు వెతికిన లభ్యం కాకపోవడంతో, వంట చెరుకు నిమిత్తమై సమీప అడవుల్లో గ్రామస్తులు వెళ్లగా నరసింహస్వామి మృతదేహం లభ్యమైందని గ్రామస్తులు తెలిపారు. దీంతో మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్1,ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల, మర్రిగూడెం తండా, తిర్లపురం తండా, బుద్దారం గ్రామంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ టీంలు సంయుక్తంగా ఎక్సైజ్ సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9మందిపై కేసులు నమోదు చేసి 32లీటర్ల సారాయిని సీజ్ చేసి 800లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్, కిరిటి, హెడ్‌కానిస్టేబుల్ మధు, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యాదగిరి, అశ్విని, శేఖర్, వెంకన్న, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని షాప్ నెంబర్ 22,48 లను తహశీల్దారు దొడ్డారపు సైదులు, జిల్లా పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చే నెలలో కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దిన్, నాయకులు గంగయ్య, అఫ్జల్, రవికుమార్, ప్రమోద్, అన్వర్, డీలర్లు వెంకన్న, మల్లయ్య, శ్రీను, రామన్న, రాము, నర్సింహరావు, భద్రయ్య పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల సాధన కోసం కమిటీల ఏర్పాటు

### ప్రకటించిన కొత్తకాపు లక్ష్మారెడ్డి

భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త



అఖిల భారతీయ కధాస్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల సాధన కోసం బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు కమిటీలను కొత్తకాపు లక్ష్మారెడ్డి నియమించినట్లు బీఎంఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ మంగళవారం ప్రకటించారు. సంస్థాగత ఇంటర్నల్ ఆడిటర్స్‌గా మండ రమాకాంత్, సురేష్ రాథోడ్, మీడియా ఇంచార్జీలుగా యాదగిరి సత్తయ్య, జయంత్ అసోల్, అనూప్ సింగ్, సుదర్శన్ మెహంతి, దీపక్ సింగ్ చౌహన్, సంజయ్‌సింగ్, సేఫ్టీ కమిటీ సభ్యులుగా నాతాడి శ్రీధర్‌రెడ్డి, ఉమేష్‌కుమార్‌సింగ్, సంజయ్‌సింగ్, జయంత్ అసోల్, సుజిత్‌ఝా, కుమారి సుస్మితపాటిల్, అంగద్ ఉపాద్యాయ, లీగల్ సెల్ విభాగం మెంబర్‌లుగా పులి రాజిరెడ్డి, పి మాదవనాయక్, అనంద్‌ప్రతాప్ సింహ్, కుమారి సుస్మిత పాటిల్, దిలిప్ సత్‌పుతే, మెడికల్ విభాగంకు పి మాధవనాయక్, రాజ్‌కుమార్ సింగ్, అక్షర్ కరే మోర్, పెన్సనర్స్ విభాగంకు మండ రమాకాంత్, మర్జుల్ హాక్ అన్సారి, అరుణ్ ప్రధాన్, నారాయణరావు శరత్కర్, రవీంద్ర మిశ్రాలను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్ వెల్లడించారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

*ఏప్రిల్ 1, (ప్రభాతవార్త) బాలసముద్రం :*

ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హన్మకొండ 5 వ డివిజన్ రెడ్డి కాలని !! 57 వ డివిజన్ గోకుల్ నగర్ లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు.దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్,



# పేదలకు వరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*రాయపర్తి (ప్రభాతవార్త) ఏప్రిల్ 01*

రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి !! షాదీ ముబారక్ చెక్కులను, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి !! షాదీ ముబారక్ పథకాల అమలులో భాగంగా రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి.ఈ సందర్భంగా 20 మంది లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యాలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల కూతుళ్ల పెళ్లికి సహాయం చేయడం కోసం కళ్యాణలక్ష్మి !! షాదీ ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా వివాహ ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించడమే మా లక్ష్యం..ప్రతి అర్హ లబ్ధిదారునికి ఈ పథకం అందేలా నిరంతరం పనిచేస్తున్నాం. ఏదైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించండి. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాన్ని అందించేందుకు నేను, నా ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, కాంచనపల్లి వనజారాణి,మాచర్ల ప్రభాకర్,, గోవర్ధన్ రెడ్డి,రాయపర్తి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతుల సమస్యల పై కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం.

**మాయమాటలతో రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.**

**రైతుల సమస్యల పరిష్కారం కొరకై బీజేపీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 04.2025 నాడు "రైతు సత్యాగ్రహ దీక్ష".**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలి.**

**బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పిలుపు.**

*ప్రభాతవార్త సుబేదారి:*

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని, అధికారంలోకి వచ్చిననాటి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారి కన్నీటికి కారణం అయ్యింది అని, రైతుల సమస్యలను పరిష్కారం కొరకు బీజేపీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 04.2025 నాడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ..రైతు సత్యాగ్రహ దీక్ష చెప్పటనున్నట్లు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారు, మరియు బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రోజు హనుమకొండ హంటర్ రోడ్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు శ్రీ గోలి మధుసూదన్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై సత్యాగ్రహ దీక్ష విజయవంతం కొరకు దిశానిర్దేశం చేశారు. ఈ యొక్క సత్యాగ్రహ దీక్ష కు బిజెపి నాయకులు, ఎమ్మెల్సీ మల్లా కొమరయ్య గారు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు అని, ఈ దీక్షలో రైతులతో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, జాతీయ, రాష్ట్ర, జిల్లాల నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ప్రజాప్రతినిధులు, బిజెపి కిసాన్ మోర్చ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొంటారు అని కొలను సంతోష్ రెడ్డి గారు తెలియజేశారు.ఈ సమావేశంలో బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర బాధ్యులు జగన్మోహన్ రెడ్డి, మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, పుల్యల రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృతరావు, బిజెపి జిల్లా నాయకులు నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, కేతిపెల్లి సంపత్ రెడ్డి, నాగరాజు, అరణ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్ కు సన్మానం.

*శాయంపేట, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త)*

విధి నిర్వహణలో ఉన్నతాధికారులతో పాటు తోటి మిత్రులతో కలిసి శాయంపేట పోలీస్ స్టేషన్ లో గత ఐదేళ్ల పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన కె.రంజిత్ కుమార్ ఇటీవల హన్మకొండ ట్రాఫిక్ కు బదిలీ అయ్యారు.మంగళవారం శాయంపేట పోలీస్ స్టేషన్లో పరకాల రూరల్ సీ.ఐ. పి .రంజిత్ రావు ,దామెర ఎస్సై కె.అశోక్ , ఏఎస్ఐ కుమారస్వామి, మాధవరావు, ప్రసాద్,శంకర్, ఐడబ్ల్యు రవీందర్, నమిండ్ల అశోక్, సతీష్, శ్రీధర్ మహిళ పోలీసు సిబ్బంది బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్ రంజిత్ కుమార్ ను శాలువతో సన్మానించి అభినందించారు.







# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి (ప్రభాత వార్త) ఏప్రిల్ 1*

రాయపర్తి మండల కేంద్రంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని రాయపర్తి మండల కేంద్రంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ పథకం ప్రారంభాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే గారికి ప్రజలు హర్షం వ్యక్తం



చేస్తూ, పథకం ద్వారా తమ కుటుంబాలకు మేలుచేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపుదిద్దుకోవాలి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చాం. ఈ పథకం ద్వారా లబ్దిదారులు నెలకు సరిపడా నాణ్యమైన బియ్యం ఉచితంగా పొందగలుగుతారు.ఈ పథకాన్ని రైతులకు, వినియోగదారులకు లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బియ్యం సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా, ప్రతి అర్హ వ్యక్తికి నాణ్యమైన ధాన్యం అందేలా పర్యవేక్షణ జరుగుతుంది.అలాగే, ఈ పథకం అమలులో ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నాను. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గారు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు అమ్యా నాయక,సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,నాయకులు, గ్రామ పెద్దలు, మచ్చ రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం.

## గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల తిరుపతి.

*శాయంపేట, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు మాందారిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల తిరుపతి అన్నారు. మండలంలోని మాందారిపేటలోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు.ఈ మేరకు తిరుపతి మాట్లాడుతూ ఆహార భద్రత కార్డు ఉన్న లబ్దిదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిమ్మల రమేష్. మాజీ సర్పంచ్ లు రేణుకుంట్ల సదయ్య,జిన్నా రాజేందర్,లోకలబోయిన సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చందనాల సునీల్,రావుల శ్రీనివాస్, గాజర్ల అమర్, మిద్దేపాక మధుకర్,పద్మశాలి సంఘం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బడుగు అశోక్, కొమ్ముల విష్ణు, రేషన్ డీలర్ ముక్క కృష్ణమూర్తి ఉన్నారు.



## ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీని ములుగు జిల్లా కు కేటాయించాలి

రాజమల్ల సుకుమార్.



**మంగపేట ఏప్రిల్ 01, ప్రభాత వార్త.** ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ పార్టీకి ప్రస్తుత సభ్యుల సంఖ్య బలం ప్రకారం ఎమ్మెల్సీలు ఒకటి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ములుగు నియోజకవర్గానికి చెందిన నాయకులకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వవలసిందిగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి విజ్ఞప్తి చేస్తున్నాం అని ములుగు నియోజక నాయకులు రాజమల్ల సుకుమార్ పేర్కొన్నారు. ములుగు నియోజకవర్గం 1952లో ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ములుగు నియోజకవర్గానికి దాదాపు 73 సంవత్సరాలు గడుస్తున్న నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎమ్మెల్సీగా ఉన్నటు వంటి చరిత్ర ములుగు నియోజకవర్గానికి లేదని ఏ రాజకీయ పార్టీ నాయకత్వం కూడా ములుగు నియోజకవర్గానికి చెందిన వ్యక్తులకు ఎమ్మెల్సీలుగా అవకాశాలు కల్పించలేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఈసారి కచ్చితంగా ఎమ్మెల్సీ అవకాశం ములుగు నియోజక వర్గానికి సంబంధించిన మేతలకే ఇస్తే మీ యొక్క వర్గంలో పార్టీ పటిష్టతకు పార్టీ నిర్మాణానికి ఎమ్మెల్సీ పదవి ఉపయోగపడుతుందని దయచేసి రాష్ట్ర నాయకత్వం పార్టీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం కోసం ములుగు జిల్లాకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ములుగు జిల్లాకే ఇవ్వ వలసిందిగా సుకుమార్ కోరారు.

## సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం

గాజర్ల రాజు.



**మంగపేట మార్చి01, ప్రభాత వార్త.** సన్న బియ్యం ఇస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందనీ గాజర్ల రాజు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి సీతక్క కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మంగపేట మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గాజర్ల రాజు మాట్లడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అని, సన్నబియ్యం ఇవ్వాలన్న దృక్పథంతో ప్రజాపాలన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం. ఉగాది పండగ కానుకగా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉత్తమ్ కుమార్ రెడ్డి దనసరి అనసూయ సీతక్క గ మంత్రి మండలి ఆధ్వర్యం లో అందిస్తున్న కానుక అని అన్నారు. చారిత్రాత్మకంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలోని 80శాతం పైగా పేదవారికి ప్రజానీకానికి లబ్ధి చేకురుతుందని అన్నారు దేశంలోనే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని తెలియజేశారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్రం అన్నారు..10 సంవత్సరాల లో పిడిఎఫ్ బియ్యాన్ని మిల్లర్లు రీసైకిలింగ్ చేసి కోట్ల రూపాయలు సంపాదించారని వాటికి చెక్ పెట్టడానికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదవారి కడుపు నింపాలనే లక్ష ్యంతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ ఉంటుందని, అలాగే ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ చిర స్థాయిలో నిలిచిపోతుందని తెలిపారు.

## చత్తీష్ గడ్ ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వహత్యలే

ఈ ఎన్ కౌంటర్లకు రక్తపు బాకీ తీర్చుకుంటాం,
కేంద్ర,,రాష్ట్రాల చేతుల్లో రాజ్యహింస
ప్రజాసామ్యం ఖూని,
అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్న ఎన్ కౌంటర్లు,
కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలె భాధ్యత వహించాలే,
మావోయిస్టులు మోనంగ ఉన్నారని రెచ్చిపోతె మూల్యం తప్పదు.
మావొయిస్టు రాష్ట అధికారప్రతి నిధి జగన్ పేరలేఖ.

**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 01)** చతీతీష్ గడ్ లొ కాల్పులకు దిగి మాహోమం సృష్టించుతున్నారు. ఇక్కడజరిగే ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలె అనిమావొయిస్టు పార్టీ మండిపడింది. రాష్టకమిటి అధికారప్రతినిధి జగన్ పేరుతొ లేక విడుదల చేశారు. కార్మికుల పేరుతొ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పులకు దిగారన్నారు వందలాది మందిపోలీసు బలగాలను దింపిమారన హోమం సృస్టించుతు ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వరుసగా జరుగుతున్న ఎన్ కౌంటర్లకు నెత్తుటి బాకీ తీర్చుకుంటామన్నారు ఆలేఖలొ పలు అంశాలను తెలిపారు. కేంద్ర,రాష్టప్రభుత్వాల చేతుల్లొ రాజ్యహింశ, ప్రజాసామ్యం ఖూని చేయబడు తుందన్నారు .అడవులొ కాల్పులకు దిగి రక్తపుటేరులు పారెస్తున్నారన్నారు. ఈనెల కౌంటర్లన్నింటికి కేంద్ర,రాష్టాలె భాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మావొయిస్టు పార్టి మోనంగా ఉన్నారని బావిస్తె, ఏదొక రోజున తగినమూల్యం తప్పదని హెచ్చరించారు. కేంద్ర,,రాష్ట ప్రభుత్వాలు దేశాన్ని బహుళ జాతికంపేనీలకు తాకట్టుపెట్టి పేదలను దోచుకుంటున్నాసని ద్వజమెత్తారు. ప్రజలు తిరుగు బాటుచేసి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చత్తీష్ గడ్ మారణహోమం ఆపకపోతె ప్రజలె బుద్దిచెబుతారని హెచ్చరించారు. అదికారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలపై జులూం చేయడం తప్ప చేసేదిమి లేదన్నారు. ప్రభుత్వాల అరాచకాలు ఎన్నోరోజులు సాగవన్నారు. ప్రజల తిరుగుబాటు చేస్తె పతనం తప్పదన్నారు. కేంద్రం దోబుసులాటలొ రాష్టం నడుస్తుందని తెలిపారు. ప్రజాపాలన మరచిపోయి పోలీసుబలగాలను ఉసిగొల్పి కాల్పులకు దిగి అమాయకులను హతమార్చడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. దేశప్రజలు, రాష్టప్రజలు చూస్తున్నారని తెలిపారు. కాల్పుల్లొ అమరులైన కామ్రేడ్ల నెత్తుటి బాకితీర్చుకుంటామని హెచ్చరించారు. ఎన్ కౌంటర్లపేరుతొ కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు గిరిజన ప్రజలను భయభ్రాంతులకు గూరిచేస్తున్నారని విమర్సించారు. ఈప్రభుత్వాలకు ప్రజలె తగినగుణపాఠం చెబుతారన్నారు.

## ముస్తాబైన పూజారుల విశ్రాంతి భవనం

భవనాన్ని పరశీలించిన దేవాదాయ ఈ ఓ
పూజారుల చిరకాల కళ నెరవేరిన వేళ.

**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 01)** మేడారంలో పూజారుల కోసం నిర్మిస్తున్న విశ్రాంతి భవనం ముస్తాబైంది. అన్నిహంగులు పూర్తిచేసుకుని ప్రారంభా నికి సిద్ధమైంది. దేవాదాయ శాఖ ఈ ఓ సైతం పరశీలించారు. ఎట్టకేలకు పూజారులకు ప్రభుత్వం భవనం నిర్మాణానికి స్థలం కేటాయించింది. నిదులను కూడమంజూరిచేయగ పనులు మినిజాతరకు ముందు గానె ప్రారంబించారు. ఎన్నో ఏండ్లుగా విశ్రాంతి భవనం పూజారులకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్షమొ, అదికారుల పట్టింపులేన తనమొ అయిదేండ్లుగ సమస్య పెండింగులొ ఉండెను. పూజారుల సంఘం అద్యక్షులు సిద్దబోయిన జగ్గారావు అద్వర్యంలొ పూజారులు ఆరునెలలుగా భవనం కోసం పడరాని ప్రయత్నాలు చేశారు. వరంగల్ లొ ఉన్నటువంటి పూజారులకు కేటాయించిన స్థలంలొ భవనం నిర్మించి ,దానిని ఆక్రమించుకున్నారు. అని ఆరోపించారు. ఎట్టకేలకు మేడారంలొ ప్రభుత్వ స్థలం ఉండగా భవనం నిర్మించారు. పనులన్ని పూర్తయినాయి.



## డబుల్ ఇండ్ల డబ్బులు డమాల్...?

ఉలుకు పలుకు లేనట్లుగా అధి కారులు వ్యవహారం,
ఇండ్లు మంజూరైన లబ్దిదారుల ఆందోళన



తాడ్వాయ ప్రభాతవార్త (ఏప్రిల్ 01) ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి నీడకల్పించాలని ప్రభుత్వం లక్షంగా పెట్టుకుంది. అధికారూల నిర్లక్షం మూలంగా ఆంక్ష నీరు గార్చారనె ఆరోపనలు వస్తున్నాయి. మండలం లోని గంగారం గ్రామ పంచాయితీలొ అన్నారం, ఇమ్మడిగూడెం గ్రామాలలొ 25 మంది పేదలకు ప్రభుత్వం ఇండ్లను మంజూరిచేసింది. డబ్బులు కూడ ఇచ్చింది. కానిపనులు చేపట్టి పూర్తిదశకు వచ్చేవరకు చేసి చివరి దశలొ నిలిపి వేశారు. మూడెండ్లు దాటుతుంది. అదికారులు పట్టించుకోవడం లేదంటు న్నారు. కమిటిసబ్యులు ఇండ్లజాడలేదని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. 25 శాతం పనులు మిగిలాయని అంటున్నారు. కమిటి సబ్యులు కూడమల్లగులాలు పడ్డారని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన పి ఆర్ శాఖ అధికారులు పట్టించుకోని మిగతానిదులు సమకూర్చే విధంగా మంత్రి దృష్టికి తీసుకెల్లి కృషిచేయాలని కోరుతున్నారు. లబ్దిదారులు కూలెగుడిసెల్లొ ఎంతకాలం ఉండాలని ప్రశ్నిస్తున్నారు. డబ్బులు ఉన్నట్లా ఊడినట్లా అనేధి సందేహాలు వస్తున్నాయి

# ములుగు వార్త

## ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య

నిర్బంధాన్ని ప్రయోగిస్తే విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు




**ములుగు, ఏప్రిల్ I, ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం బాలు అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి, ఎల్ రవి మాట్లాడుతూ మా పాలనలో నిర్బంధాలు ఉండవని నా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజాపాలనలో ప్రజలకు విద్యార్థులకు గోడును వెలిబుచ్చే అవకాశం కల్పిస్తామని సింహాసనం ఎక్కి గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను లాక్కునే ప్రయత్నం చేయగా దానిని విద్యార్థులు అడ్డుకుంటే అర్థరాత్రికి రాత్రే విద్యార్థులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అదేవిధంగా విద్యార్థుల ఫోన్లు లాక్కొని విద్యార్థులను రిమాండ్ కు తరలించడం అనేది హేయనీయమైన చర్య అని అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, యుగెంధర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ I ఫలితాల్లో 22 ర్యాంకు సాధించిన శీలం మేఘ

అభినందించిన కుటుంబ సభ్యులు



**ములుగు, ఏప్రిల్ I, ప్రభాతవార్త :** ములుగు పట్టణానికి చెందిన శీలం రఘువీర్ శ్రీదేవిల కుమార్తె శీలం మేఘ గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ 22, జోనల్ రాంక్ 12 సాధించి మంచి ప్రతిభ చాటడంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ములుగు పట్టణానికి చెందిన మాజీ ఎస్బిహెచ్ సెక్యూరిటీ గార్డ్ దివంగత శీలం పాపారావు, ములుగు గ్రామపంచాయతీ మాజీ ఈవో దివంగత చాతరాజు వెంకటేశ్వర్లు మనమరాలు శీలం మేఘ మంచి ప్రతిభ కనబరిచి ర్యాంక్ సాధించినందుకు ములుగు పట్టణ వాసులతోపాటు ప్రేమనగర్ గ్రామస్తులు అభినందిస్తున్నారు. మేఘ గ్రూప్ 1 లో మంచి ర్యాంక్ సాధించి ఆ కుటుంబానికి ములుగు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అభినందనలు తెలుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదం లో మహిళ దుర్మరణం

*...ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త;*



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో చిరుతపల్లి గ్రామం లో సోమవారం సాయంత్రం 5గంటలకు బైక్ పై వెళ్తున్న మహిళా అదుపుతప్పి కింద పడి తలకు బలమైన దెబ్బ తగలడం తో స్పృహ కోల్పోయింది. క్షత గాత్రురాలు చిరుతపల్లి గ్రామం నివాసి అయినా అట్టం ముత్తమ్మ భర్త కృష్ణ మూర్తి వయసు (50) గుర్తించారు. గ్రామస్తులు హుటాహుటిన వెంటనే 108 ద్వారా వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ములుగు తరలించారు. అక్కడ ఆమె పరిస్థితి విషమంగా మారడంతో వరంగల్ ఎంజీ ఎం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. దీనితో చిరుతపల్లి గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# చలివేంద్రం నిర్వహణ అభినందనీయం

...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు,1ఏప్రిల్,ప్రభాతవార్త:** వేసవిలో ప్రజల దప్పిక కోసం మండల కేంద్రంలో అశ్వసేన,వానరసేన యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సహకాంతో చలివేంద్రం ఏర్పాటు అభినంద నీయమని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంద్వారా ప్రజల మన్నన పొందుతారన్నారు.అశ్వసేన,వానరసేన చేసే కార్యక్రమాలు మండలంలోని యువతకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు.మంగళవారం ఆయన చలి వేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్



కమిటీ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం,నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి,జాజుల అంజయ్యగౌడ్,పాలకూరి యాదయ్యగౌడ్,పాల్వాయి చెన్నారెడ్డి, కుంభం చెన్నారెడ్డి, పందుల మల్లేష్,మాదగోని రాజేష్‌గౌడ్,దుబ్బ రవి,కురుమూర్తి దిలీప్, పందులస్వామి, నేరేడు రవివర్మ, కమిటీసభ్యులు,పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి

మునుగోడు,1ఏప్రిల్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణిలో భాగంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని ఊకొండి గ్రామంలో మంగళవారం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటి చైర్మన్ దోటి నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపిపిలు పోలగోని సత్యం,కర్నాటి స్వామి,మేడి యాదయ్య నాగలక్ష్మి,మాజీ జెడ్పీటిసి జాజుల అంజయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయిచెన్నారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మాజీ సర్పంచులు నడింపల్లి యాదగిరి,మిర్యాల వెంకన్న,మాదగోని రాజేష్, పాలకూరి యాదయ్య, బూడిద లింగయ్య,నిమ్మల స్వామి,నాయకులు మాదగోని దేవలోకం, భీమగోని ముత్యాలు,చలిచీమల యాదగిరి,బొడ్డుపల్లి యాదగిరి, బోయపల్లి వెంకన్న,బోయపల్లి శంకర్,బోయపల్లి రాజు, బొడ్డుపల్లి సత్తయ్య, సామల వెంకటేశం,బొడ్డుపల్లి కృష్ణయ్య,దర్పల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణి

...తహసీల్దార్ బి.శ్రీనివాస్

**మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ బక్క శ్రీనివాస్ మంగళవారం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతీ తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు లబ్ది పొందాలని మండల ప్రజలను కోరారు.అదేవిదంగా రేషన్‌బియ్యం పంపిణీలో దుర్వినియోగానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాలమేరకు సంబంధిత అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు,మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్



శ్రీనివాస్, మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి,మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,మేతరి యాదయ్య, బాలయ్య, వజ్రమ్మ, సత్తిరెడ్డి, మహేందర్, లోకేష్,రవి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్వీ నాయకుల అరెస్టు

చింతపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:



హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత ధారుణమని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళిమాదిగ అన్నారు.మంగళవారం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకోసం ధర్నాకు వెళుతున్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో అసువులుబాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటి అని గుర్తు చేశారు.తొలిదశ ఉధ్యమం తరువాత హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరుప్రఖ్యాతలు సాధించుకుందని,అక్కడ చదివే విద్యార్థులు విదేశాల్లో గొప్ప సేవలు చేస్తున్నారని,దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నదన్నారు.యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థంలేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇదని ఆయన అన్నారు.హైద్రాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదని అన్నారు.అరెస్టు అయినవారిలో బిఆర్ఎస్వీ నాయకులు మిడిదొడ్డి నరసింహ,కానుగుల సురేష్,తదితరులు ఉన్నారు.

# ఇష్టారాజ్యంగా వ్యవహరించే డీలర్లపై చర్యలు తప్పవు

...మాచన రఘునందన్

మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:



ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రహసనం చేసేలా ఏ డీలర్ వ్యవహరించినా డీలర్‌షిప్ రద్దుకు సైతం వెనుకాడే ప్రసక్తి లేదని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేశారు. రేషన్ షాపులకు చేరిన సన్నబియ్యం స్టాక్‌ను పౌరసరఫరాల శాఖ ఆదేశాలు,నిర్ధేశాల ప్రకారం పంపిణి చేయాలని ఆయన స్పష్టం చేశారు.కాగా కొందరు డీలర్లు నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా ప్రాంతాలనుంచి ఫిర్యాదులు వచ్చాయని,ఈ పరిస్థితుల నేపథ్యంలో రేషన్‌ను మా ఇష్టంవచ్చినట్లు నిర్వహిస్తాం అన్న భావన ఉన్నవారు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని రఘునందన్ సూచించారు.సన్నబియ్యం ఏయే ప్రాంతాల్లో ఎవరిచేత పంపిణి ప్రారంభించాలి అనే విషయాన్ని ఇప్పటికే డీలర్‌లకు సమాచారం అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఆలయ ప్రాంగణంలో అన్నవితరణ

చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:



మండలంలోగల బంగారిగడ్డ గ్రామంలో మేకల విజయభాస్కం, మేకల నిఖిల్, మేకల ప్రవీణ్‌లు తమ సొంత ఖర్చులతో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం వారు ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి దేవస్థానం డైరెక్టర్ బోయపల్లి రాములు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ మాఫియాకు బేడీలు ఖాయం

....మాచన రఘునందన్

**నాంపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:** రేషన్ బియ్యం దందా అలవాటు చేసుకున్న వాళ్లను హిస్టరీ షీటర్‌గా నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నాంపల్లిలో మాట్లాడారు.కొందరు వ్యక్తులు గత కొంతకాలంగా రేషన్ బియ్యం దందా చేయడమే అలవాటుగా చేసుకున్నారని, పోలీసులు కేసులు పెట్టగానే నిందితులు ఎలాగోలా విడిపించుకుని తిరిగి దందాకు తెరతీస్తున్నారని అన్నారు.ఇలాంటివారిపై పకడ్బంధీగా జైలుకు వెళ్లేలా కేసులు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ధరఖాస్తుల స్వీకరణ

చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలను చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినా నేటికీ అమలు చేయక పోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో అర్హతగలవారినుండి ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.ఈ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి,సీనియర్ నాయకులు బొబ్బల మురళీ మనోహర్‌రెడ్డి,జిల్లా నాయకులు సోమ నరసింహ,యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,జిల్లా నాయకులు ఏనుగు వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నలపరాజు యాదగిరి,మండల నాయకులు దాసరి శంకర్,తిరుమని కృష్ణయ్య,నాయకులు కటుకూరి రామలింగం,నలపరాజు సత్తయ్య,సరికొండ సైదులు,నీలకంఠం నగేష్,గోళ్లూరి శేఖర్,స్థానిక బూత్ అధ్యక్షులు తిరుమని సత్యనారాయణ,నాయకులు అనిమల్ల కృష్ణయ్య, తిరుమని శివ,ఎలవర్తి ప్రవీణ్,చేపూరి తిరుమలేష్ ,కారింగు స్వామి, దామెర కిరణ్,ఎలవర్తి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో పోటెత్తిన దీక్ష పరులు

మల్యాల, ప్రభాత వార

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, ఈనెల 11 నుండి 13 వరకు ఆలయంలో చిన్న జయంతి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో అనేకమంది కొండగట్టుకు తరలివచ్చి దీక్షలు స్వీకరణ తోపాటు శ్రీ స్వామివారి దర్శించుకున్నారు, దీంతో ఆలయంలో సాధారణ భక్తులతో పాటు దీక్ష స్వాము ల రద్దీతో ఆలయ మాడవీధులు కాషాయ వర్ణంగా మారింది, అంతేకాకుండా శ్రీ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో క్యూ లైన్లు నిండిపోగా, ఆలయ బయట నుండి భక్తులు దర్శనానికి గంటల తరబడి నిలబడ్డారు, కాగాఆలయ అధికారుల తో పాటు అవుట్ పోస్టు ఏఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు,

### కేంద్రంపై పోరుకు ఢిల్లీకి బయల్దేరిన

# నర్సంపేట నియోజకవర్గ బీసీ సంఘ శ్రేణులు

*నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

బీసీలకు 42 శాతం పార్లమెంట్‌లో బిల్లుపెట్టి చట్టాన్ని చేయాలని కోరుతూ కేంద్రంపై పోరుకు డిల్లికి బయల్దేరినట్లు నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపు మేరకు ఈ నెల 2వ తేదిన హాలో బీసీ ఛలో ఢిల్లీ ధర్నా కార్యక్రమం డిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ వద్ద బీసీ పోరుగర్జనతో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బీసీ సంక్షేమ సంక్షేమ సంఘం నాయకులతో పాటు బీసీ శ్రేణులు మంగళవారం కాజిపేట రైల్వే



స్టేషన్ నుండి తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల నాయకులు చెన్నూరి రవిముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, కొడూరి శ్రీదేవి, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్, బీసీ సంఘం నాయకులు కారుపోతుల వీరభద్రయ్య, బండి వెంకటేశ్వర్లు, చాగంటి రమేష్, అమ్మ రమేష్, బర్ల యాకయ్యలతో పాటు బీసీలు పాల్గొన్నారు.

## పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ హామీలు ఎందుకు అమలు చేయలేదు

**-పాలాయి రవికుమార్**

*నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలుపాలని కాంగ్రెస్ నాయకుడు సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తన పార్టీ పత్రికలో రాసిన వ్యాసంలో కాంగ్రెస్ పార్టీ అగాధపాతానికి పోతుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఎవరిని పాతాలానికి తొక్కుతారో తెలుసుకోవాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు ముఖ్యంగా దళితులకు మూడెకురాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు దళిత బందు పథకం రైతులకు రుణమాఫి రేషన్ కార్డులు ఇలా ఎన్నో హామీలను విస్మరించిందని ఈ విషయాలు పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజలకు చెప్పిన తర్వాత కాంగ్రెస్ 18 నెలల పాలనను విమర్శిస్తే బాగుంటుందన్నారు. కేసీఆర్ కొట్లాడితేనే ప్రత్యేక రాష్ట్రం రాలేదని సోనియాగాంధీ పెట్టిన బిక్షే తెలంగాణ అని నాడు కేసీఆర్ తెలంగాణ కోసం సోనియాగాంధీ కాళ్లు మొక్కన సంగతి పెద్ది సుదర్శన్‌రెడ్డికి తెలియదా అని అన్నారు. అక్రమ సంపాదనతో పత్రిక పెట్టి ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేయడం మానుకుంటే మంచిదన్నారు. ఇప్పటికైనా పెద్ది సుదర్శన్‌రెడ్డి వాస్తవాలు గ్రహిస్తే బాగుంటుందని రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎవరికి కర్రుకాల్చి వాతపెడుతారో తెలుస్తుందని మోసపూరితంగా పత్రిక ప్రకటణలు చేసి మీ స్థాయిని దిగజార్చుకోవద్దని అన్నారు.

## కులగణన సిబ్బంది గౌరవ వేతనం విడుదల చేయాలి

*నల్లబెల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



కులగణనలో పాల్గొన్న సిబ్బందికి ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం విడుదల చేయాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదరకు విజ్ఞాపన పత్రాన్ని టిడివివి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య సబ్‌పోస్టుఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని కులగణనలో పాల్గొన్న సూపర్వైజర్లు ఎనుమరేటర్లు ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ప్రైవేటు ఆపరేటర్లు గౌరవ వేతనం నిధులు విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలని ఉన్నత విధులు అభ్యసించినటువంటి నిరుద్యోగ యువతీ యువకులు చిన్న చిన్న ఉద్యోగులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని వీరందరిని కూడా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది జీవన ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న యువత యువకులను ఆర్థికంగా ఆదుకోవాలని పెండింగ్ గౌరవ వేతనాలను విడుదల చేసి మానవతా దృక్పతంతో ఆదుకోవాలని కలెక్టర్‌ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, తిరుపతి, నవీన్, బ్రాంచి పోస్టుమాస్టర్ రూప్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎంసి వైస్ చైర్మన్ హరిబాబు

*ఖానాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మంగళశారం ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్నబియ్యం అందించడమే లక్ష్యమని అన్నారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు కూడా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం మాజీ సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు, ఎడ్ల మోహన్‌రెడ్డి, గంద్రాతి రవి, బ్రహ్మాచారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యుగాధి సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*




త్రైత సిద్దాంత యుగాధి నూతన సంవత్సర క్యాలెండర్‌ను చెన్నారావుపేటలో మంగళవారం ఆవిష్కరించారు. త్రిమత ఏకైక గెరువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల ఆశీస్సులతో త్రైత సిద్దాంత ప్రభోద సేవా సమితి జిల్లా కమిటి ఆధ్వర్యంలో యుగాధి తెలుగు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కమిటి ఆధ్వర్యంలో పోలిస్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలతో పాటు తెలుగు నెలలు, హిందుమత జ్ఞానం వంటి అనేక అంశాలను రూపొందించారన్నారు. ఇలాంటి క్యాలెండర్‌ను అనుసరించడం ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు ఓం ప్రకాష్‌ఆచారి, రమణాచారి, శరత్, కిరణ్‌ఆచారి, విక్రమాచారి, పద్మ, అక్షయ, శశిరేఖ, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్నం బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు

*నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణానికి చెందిన 23వ వార్డులో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిండచమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రేషన్ కార్డు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వార్డు ఇంచార్జి మాదాసి రవికుమార్, వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 16వ వార్డు ఇంచార్జి బాణాల శ్రీనివాస్, బైరగోని రవి, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, కోమటి సరోజన, ప్రభుదాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 21, 22వ డివిజన్‌లో 8వ నెంబర్ రేషన్ షాపు వద్ద మున్సిపాలిటి మాజీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేముల సారంగంగౌడ్, బానాల శ్రీనివాస్, దండెం రతన్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్‌కుమార్, సాయిపటేల్, స్వచ్చంద సంస్థల ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, డిలర్ శశిరేఖలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్

*నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ కత్తి కిరణ్, లక్నెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు అయిలోని అశోక్, నర్సంపేట పిఎసిఎస్ మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి రవికుమార్, నర్సంపేట మండల వైస్ ప్రసిడెంట్ గజ్జి రాజు, లక్నెపల్లి యూత్ అధ్యక్షుడు గొడిశాల సురేష్, నర్సంపేటం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడిశాల సురేష్, నర్సంపేట మండలం యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సూదుల మహేందర్, చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెట రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సీపీఆర్ఎంఎస్ గడువు పెంపు

*భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త*

సింగరేణి యాజమాన్యం విశ్రాంత ఉద్యోగుల కోసం సీపీఆర్ఎంఎస్ స్కీమ్ హెల్త్ కార్డుల కోసం చివరి అవకాశం ఇస్తూ ధరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15 వరకు కల్పించినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఉద్యోగులందరూ మీ దగ్గరలో ఉన్న విశ్రాంత ఉద్యోగులకు తెలియపరచి ఈ అవకాశంను సద్వినియోగం చేసుకునే విధంగా సహకారం అందించాలని కోరారు. గడువు తేదీ తర్వాత వచ్చిన ధరఖాస్తులను తిరస్కరించటం జరుగుతుందని యాజమాన్యం ఆ ప్రకటనలో తెలిపింది.

# ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి

## ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రాథమిక పాఠశాలలో తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు .మంగళవారం హనుమకొండ జిల్లా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సిరెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హనుమకొండ ,వరంగల్ రెండు జిల్లాల అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు ,తాటికాయల కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ విద్యా రంగానికి ప్రాథమిక స్థాయి పునాది రాయి అని దాన్ని బలోపేతం చేయాలంటే కచ్చితంగా ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని అన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మార్పులు చేయాలన్నారు. అలాగే ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలు పిఆర్సి నష్టపోయారని అన్నారు. అలాగే ఉద్యోగ ,ఉపాధ్యాయులకు రిటైర్డ్ ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు .ఈ సమావేశానికి మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, అలాగే పెండింగ్లో ఉన్న మల్టీ జోన్ 1,మల్టీజోన్ 2 ప్రధానోపాధ్యాయ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు . పాఠశాలలు ప్రారంభించే నాటికి విద్యార్థులందరికీ యూనిఫార్మ్స్ ,పుస్తకాలు సకాలంలో అందజేయాలని అన్నారు .పాఠశాలల నిర్వహణకు పాఠశాలల నిర్వహణ గ్రాంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు .ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఉప విద్యాశాఖ అధికారులు, డైట్ లెక్చరర్లు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఇంకా ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే .సోమశేఖర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తలపెట్టిన యుపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ ,జూనియర్ లెక్చరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వసకుల శ్రీనివాస్ ,డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సంజీవయ్య , పత్రికా సంపాదక వర్గ సభ్యురాలు ఏ. విద్యా దేవి, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్ సదానంద్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ , వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు పెండెం రాజు, సి సుజన్ ప్రసాదరావు ,జిల్లా ఉపాధ్యక్షులు మైకిరి దామోదర్ ,అజ్మీరా రాజారాం, ఎస్ జ్యోతి ,వరంగల్ జిల్లా కోశాధికారి రవూఫ్ ,జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, కే మోజెస్ ,శశిధర్ రెడ్డి ,పి చంద్రయ్య ,గుండు కర్ణాకర్ ,కుమారస్వామి ,రమేష్ మెరుగు ప్రసన్నానంద్, కే సదానందం ,జి భాస్కరరావు, బి వెంకటేశ్వరరావు ,నామోజు శ్రీనివాస్ ,పాక శ్రీనివాస్, టి లింగమూర్తి, కేరవీందర్ ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణి

## హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు బొమ్మన పల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.!! దారిద్ర్యరేఖకు దిగువనున్న



కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని!! తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు.!! గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో!! రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అశోక్ రెడ్డి తో పాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ బక్కి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజీ, మాజీ సింగల్ విండో చెర్మన్ గోలి రాజేశ్వరరావు, పొన్నం యువసేన అధ్యక్షులు, తంగేపల్లపల్లి రమేష్,పాక రమేష్,గోడిశాల రాజయ్య కడారి సురేందర్, అంబాల యువరాజు, తదితరులు పాల్గొన్నారు...

# మామునూరులో మెరిసిన గ్రూప్ I ర్యాంకర్

## వాచ్మెన్ కుమారుడు గ్రూప్ I ఆఫీసర్

*ప్రభాత వార్త. ఖిలా వరంగల్*

వరంగల్ జిల్లా మామునూరు కి చెందిన గాలి రాహుల్ ఇటీవల టి జి పి ఎస్ సి విడుదల చేసిన గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ లో 555వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్ 1 ఎస్సీ కేటగిరి లో 23వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. గాలి రాహుల్ 20232024 లో టీజీపీఎస్సీ నిర్వహించిన ఏవో, జే ఏ ఓ ఎక్సమ్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (జే ఏ ఓ) గా ఎంపిక అయ్యారు. ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపల్ ఆఫీసు లో జే ఏ ఓ గా విధులు నిర్వహిస్తున్నారు . గాలి జయరవి కుమార్ దంపతుల చిన్న కుమారుడు రాహుల్ తమ స్వగ్రామం మామునూరు లో ఎస్ ఎస్ సి వరకు హరికృష్ణ హై స్కూల్ లో చదివి, వరంగల్ లోనిసివి రామన్ జూనియర్ కళాశాల లో ఇంటర్ పూర్తి చేసి హన్మకొండ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల లో డిగ్రీ పూర్తి చేశారు .అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి ( లా) చదివారు. తన తండ్రి తమని చాలా కష్టపడి చదివించాడని ,పెట్రోలు పంపులో పని చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీలో వాచ్మెన గా పని చేశాడని, నిజాం కాలేజీ లో అటెండర్ గా పని చేసి తమని పోషించాడని రాహుల్ చెప్పుకొచ్చాడు.తన తండ్రి వాచ్మెన్ గా పనిచేసిన అదే ఉస్మానియా యూనివర్సిటీలో తాను లా చదివి ఈరోజు గ్రూప్1 ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు.తన ప్రిపరేషన్ లో తన అన్నయ్య గాలి ఉదయ్ కిరణ్ ఎంతోహెల్ప్ చేశాడని, రాహుల్ చెప్పుకొచ్చారు.ఆర్థికంగా గాని మోరల్ సపోర్ట్ గా గానీ ఎమోషనల్ సపోర్ట్ గా గానీ తన అన్న గాలి ఉదయ్ కిరణ్ ఎంతో ఇచ్చాడని రాహుల్ చెప్పుకొచ్చారు. తల్లి గాలి జయ తనని ఎంతో ప్రోత్సహించిందని ఎప్పుడూ వెన్నంటే ఉండి ప్రిపరేషన్లో హెల్ప్ చేసిందని రాహుల్ చెప్పుకొచ్చారు.తన పెద్దనాన్న లా ఫ్యాకల్టీ ,ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ గా పనిచేసిన గాలి వినోద్ కుమార్ తనను సివిల్స్ ప్రిపేర్ అవమని ముందుగా చెప్పారని రాహుల్ చెప్పుకొచ్చారు.గాలి రాహుల్ బంజారాహిల్స్ తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గత మూడు సంవత్సరాలుగా సివిల్స్ ప్రిపేర్ అయ్యారని , తన ఈరోజు ఈ విజయం



వెనక తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ పాత్ర యెంతో ఉందని తమ గ్రామం నుండి తమ కుమారుడు రాహుల్ మొట్ట మొదటి గ్రూప్ 1 ఆఫీసర్ గా ఎంపిక అవడం చాలా ఆనందంగా ఉంది అని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాహుల్ చిన్నప్పటినుండి చదువులో ముందుండే వాడని చదువు పట్ల గౌరవం ,ఇష్టంతో కష్టపడి చదివే వాడని క్రమశిక్షణ తో పట్టుదలతో చదివి ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాడని, తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. నేటి యువతకు ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు

# హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని, ఖండిస్తూ హెచ్ సి యు భూముల వేలంపాటంను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హెచ్ సి యు పిలుపు ఉండగా హనుమకొండ సుబేదారిలో పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డిని జిల్లా నాయకులను జిల్లాలో కేయూ పరకాల పోలీస్ స్టేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు. భూముల రక్షణ కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హెచ్ సి యు కు ధర్నాకు పిలుపునివ్వగా వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు బోచ్చు కళ్యాణ్ జిల్లా సహకార దర్శి జశ్వంత్ పరకాల మండల అధ్యక్ష కార్యదర్శులు బోచ్చు ప్రశాంత్ ఈశ్వర్ ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని ఆయన విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది తీవ్ర అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.






# ప్రజాఉద్యమాలపై నిర్బంధం పట్ల ప్రభుత్వ పతనం తప్పదు

**- హెచ్‌సీయు భూముల వేలంపాట వెనక్కితీసుకోవాలి**

**- సీపీఎం ఆధ్వర్యంలో చౌరస్తాలో భారీ నిరసన**

*జనగామ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని, సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని, అక్రమంగా విద్యార్థినేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లే కార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ




పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థినేతలపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడడం మానుకోవాలని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందని, ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతీఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. కాలుష్యం కోరల్లో హైదరాబాద్ మహానగరం చిక్కుకోకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే అరుదైన వృక్షాలను కొట్టివేయకుండా భవిష్యత్ తరాల కోసం కాపాడుకుందామన్నారు. మానవ సమాజం మనుగడకు ఉపయోగపడే ప్రకృతి జీవవైవిధ్యాన్ని అర్థం చేసుకోలేని ప్రభుత్వ దమన కాండను ప్రతిఘటించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలనే అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, వెంటనే యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా విద్యార్థి నాయకులను సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములపట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తూ ప్రకటన చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, భూక్య చందునాయక్, మునిగేల రమేష్, చిట్యాల సోమన్న, బిట్ల గణేష్, పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, పార్టీ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

*పాలకుర్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. సామాన్యులు కూడా కడుపునిండా అన్నంతినాలనే ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని శాతాపురంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చౌక దుకాణంలో సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందజేశారు. తమ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వమని, నిత్యం వారి గురించే ఆలోచిస్తూ అభివృద్ధి దిశగా కొనసాగుతున్నమన్నారు. రైతులు సన్న బియ్యం సాగుపెంచి రూ.500 బోనస్ తీసుకోవాలన్నారు. అందువల్ల ఈసారి రికార్డు స్థాయిలో వరి పంట వచ్చిందన్నారు. పేదలకు నిలువ నీడ కల్పించాలని నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, మొదటి దశలో రాలేదని నిరుత్సాహపడ కూడదన్నారు. అర్హులైన వారికి కూడా రెండవ దశలో తప్పనిసరిగా అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటుగా ఈబీసీ వారికి కూడా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. ఈ పథకాన్ని ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కృష్ణమూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, కొండయ్య, సంతోష్, యాకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోమాత కళ్యాణమహోత్సవ ఆహ్వాన పోస్టర్ల ఆవిష్కరణ

**- లోక కళ్యాణం కోసమే గోమాతకళ్యాణం**

*జనగామ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీ శ్రీ అంబాత్రేయ క్షేత్రంలో ఈనెల 4వ తేదీ శుక్రవారం రోజున జరిగేటువంటి గోమాత కళ్యాణ మహోత్సవానికి డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి సూచన మేరకు జనగామ గీత ఆశ్రమంలో గోమాత కళ్యాణ ఆహ్వాన పోస్టర్లను అర్చకులు రాజేశ్వర్, సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ గోమాత కళ్యాణానికి ప్రతీఒక్కరు హాజరవ్వాలని సనాతన ధర్మాన్ని సంస్కృతి పరిరక్షించాలని కోరుతూ గోమాతను ప్రతీఒక్కరు పూజించాలని సకల దేవతల పుణ్యఫలం లభిస్తుందన్నారు. భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రంగయ్య నాయక్, భూక్య రాజునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్‌నాయక్, రఘునాథ్‌పల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్‌కుమార్, జిల్లా నాయకులు తులసి రామ్‌నాయక్, ప్రవీణ్ నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ పూజాకార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో జనగామ జిల్లా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ మంగళవారం నిర్వహించిన హనుమాన్ భిక్ష(అన్నప్రసాద వితరణ) కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా హనుమాన్ భక్తులను కలుసుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమాన్‌భక్తి మన సంస్కృతిలో విశేషస్థానం కలిగి ఉందని, భక్తి మార్గంలో నడిచే వారు ధైర్యంగా, నిబద్ధతతో ముందుకు సాగుతారని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వై.కుమార్ గౌడ్, జిల్లా నాయకులు లోక్కుంట్ల స్రుజన్ కుమార్, బండి కుమార్, యూత్ మండల అధ్యక్షులు దుట్బాక హరీష్‌గౌడ్, ఎడ్ల బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ మాలధారణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటితొట్టిలో జారిపడి వ్యక్తి మృతి

*పాలకుర్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



ఇంట్లో ఉన్న నీటితొట్టిలో జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాలకుర్తి మండలం వావిలాలలో చోటుచేసుకుంది. ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన దొంగరి అశోక్ (42) సోమవారం రాత్రి ఇంటి ముందు ఉన్న నీటి తొట్టి వద్ద కాళ్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు వెళ్ళారు. రాత్రి కావడంతో అనుకోకుండా ప్రమాదవశాత్తు జారిపడ్డారు. కుటుంబ సభ్యులు గమనించలేదు. అక్కడికక్కడే మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్ పాల్గొని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యరక్షణ కోసం రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అది మంచి నిర్ణయమని, ప్రజల నుండి మంచి ఆదరణ ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు రాజేష్ ఖన్నా, లక్ష్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్, ఇజ్జగిరి రాములు, సురేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సబాదు నరసమ్మ, రమేష్ రెడ్డి, బాబు, సుధాకర్‌రెడ్డి, సురేష్, రేషన్ డీలర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**- రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*



వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నరేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత. పూర్వ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, మరిన్ని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలని వారు కోరారు. ఉపేందర్ గుప్తా అనేక సేవా కార్యక్రమం చేపడుతూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కూరెళ్ల వేద కుమార్‌గుప్తా, కొమ్మారెడ్డి రాజిరెడ్డి, సాయిరెడ్డి విజయ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఆదివాసీలను హత్యలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆపరేషన్ కగర్‌ను నిలిపివేయాలని హైదరాబాద్ ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ జిల్లా నాయకులు దయాకరల్, ఎలకంటి రాజేందర్ అన్నారు. మంగళవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8వ తేదిన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అమరవీరుల స్థూపం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చతిస్గడ్ రాష్ట్రంలో ఆదివాసీలపై జరుగుతున్న హింస, దౌర్జన్యాలు, ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజ సిద్దంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసీలకు అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుందని బిజెపి పాలనలో అత్యాకాండ, క్రూరత్వానికి పరాకాష్ట ఈన్నారు. గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయని ప్రశ్నించే శక్తులను వక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్భందాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైల్లలో పెడుతున్న పరిస్థితి నేడు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, భోగి సారంగపానా, నాయకులు సాంబయ్య, వీరస్వామి, కొమురయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, రంజిత్, అశోక్, క్రాంతి, కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, బొంకూరి సౌందర్య, పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ, చందు ఆర్.మదనన్న, కే.రాజేశ్వరి, ఈ.లింగయ్య, నాగరాజు, కొమురయ్య, రజిత లక్ష్మి, ఈ.ప్రకాష్, రేవంత్, తుపాక రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## భూముల అమ్మకాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి భూముల అమ్మకాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం ఏరియా కమిటి కార్యదర్శి నమిండ్ల స్వామి అన్నారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మండల కేంద్రం చెన్నారావుపేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల విలువైన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. విద్యార్థులకు సంబంధించిన భూములు అమ్మడం మంచిది కాదని అడ్డుకున్న వారిపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బదాసి అశోక్, జనార్ధన్‌రెడ్డి, బిల్ల భూపాల్‌రెడ్డి, యాకయ్య, మొర్రి శ్రీను తదితరులు ఉన్నారు.

## దొంతికి మంత్రి పదవి ఇవ్వాలి

నర్సంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా చిలుపూరి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నర్సంపేట నియోజకవర్గ పరిధిలో బలోపేతం చేసి మొదటి నుండి ఎన్ని అవకాశాలు వచ్చిన వదులుకోని కాంగ్రెస్ పార్టీని వీడకుండా కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుకుంటూ నర్సంపేటని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మాధవరెడ్డికి క్యాబెఇనెట్లో మంత్రి స్థానం కల్పించాలని అదిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరంలాంటిదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం డీలర్ షాపులో సన్నబియ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు సన్నబియ్యాన్ని అందేవిధంగా చేస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందేవిధంగా చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, నాయకులు దంజ్యానాయక్, రొట్టె రమేష్, ఒలిగె నర్సింగరావు, మాజీ ఎంపిటిసి మోడెం మల్లేషం, సౌడారపు బాలయ్య, కొలిపాక భాస్కర్, బొనగాని ఆగయ్య, కోమాండ్ల సురారెడ్డి, ద్యాగం శివాజి, బండారి ప్రకాష్, దండు రాజేందర్; సౌడారపు రామ్మూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా సతీష్

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావు పేటలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉగాధి పర్వది నాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కమిటికి రాసమల్ల సతీష్ మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా వజ్జంతి రంజిత్, ప్రధాన కార్యదర్శిగా మడుప రాజు, సహాయ కార్యదర్శిగా వజ్జంతి రమేష్‌లు ఎన్నికయ్యారు. మండల కమిటి అధ్యక్షులు సలేంద్ర రుద్రమాచారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనధ్యక్షుడు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో సమితిని మరింత బలోపేతం చేస్తామన్నారు. అలాగే ఐక్యతను చాటుకోవాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నబియ్యం పంపిణి కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఏప్రిల్ నుండి సన్నబియ్యం పంపిణికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్, అక్కల్‌చెడ, ఉప్పరపల్లి, పాపయ్యపేట, బోజర్వు గ్రామాల్లోని రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణి చేశారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, ఖాదర్‌పేటలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్‌తో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులచే బియ్యం పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, యూత్ అధ్యక్షులు హరీష్, తూటి రమేష్‌తో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన రంజిత్‌రెడ్డి

నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీషడ్రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. చంద్రుగొండ ప్రవీణ్‌కుమార్ రేషన్ షాపులో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు ప్రారంభించారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోక అనిల్, తుమ్మిశెట్టి సాంబయ్య పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలోని పలువురు విద్యార్థి నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టులు చేపట్టారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి భూముల విషయంలో ఎలాంటి ఆటంకాలు జరగకూడదనే ఉద్దేశంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెల్లవారు జామునే తనిఖీ చేపట్టారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షుడు జన్ను రమేష్, కుక్కల సతీష్‌లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే ఇలా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేసి యూనివర్సిటి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## పెకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలం లోని అలంకానిపేట ఆర్చి పక్కన పేకాట ఆడుతు న్నారనే సమాచారంతో నలుగురు వ్యక్తుల్ని పట్టుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. నమ్మదగిని సమాచారం మేరకు అలంకానిపేట ఆర్చి పక్కన పేకాట ఆడుతున్నారనే సమాచారం ప్రకారం నలుగురు వ్యక్తుల్ని పట్టుకోవడం జరిగినట్లు అందులో మంగిశెట్టి శ్రీను, మాస్ కుమారస్వామి, ఎడ్ల లక్ష్మీనారాయణ, గాజుల జనార్ధన్ అనే నలుగురు వ్యక్తులు ఉండగా వారి వద్ద నుండి 42780 రూపాయలను, 52 పేక ముక్కలను, నాలుగు సెల్‌ఫోన్‌లను, ఒక బైకు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# హామీలన్నీ అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చిట్యాలలో సన్న బియ్యం పంపిణీ**



*చిట్యాల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలుపరుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేర కు చిట్యాల మండల కేంద్రంలోని చౌక దుకాణం 2 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంచనంగా మంగళవారం ప్రారంభించారు. అనంతరం తహసిల్దార్ హేమ అధ్యక్షతన జరిగిన సమావే శానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు పరుస్తుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం , రుణమాఫీ, రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యానికి బోనస్ గా రూ 500 అందించడం జరిగిందని పేర్కొన్నారు. సబ్సిడీపై గ్యాస్, విద్యుత్తు సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. నిరుద్యోగుల కోసం డీఎస్సీ తో పాటు ఇతర శాఖల్లో కాళీ ఉన్న సుమారు 53 వేల ఖాళీలను భర్తీ చేసి చరిత్ర తిరగరాసిందని స్పష్టం చేశారు. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను త్వరలో అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణి వల్ల బియ్యం మాఫియాని అరికట్టడం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలుపరచకుండా రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో మిగిలి ఉన్న పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్లను త్వరలో సీఎం రేవంత్ రెడ్డి అందించబోతున్నట్లు ఎమ్మెల్యే పునరుద్ఘాడించారు. మహిళ, రైతు, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహా కారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో డిసిహెచ్ఓ శ్రీనాథ్, డి ఎం రాములు, ఏసిఎస్ఓ వేణుగోపాల్ , సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ రాజు , డీలర్లు సదయ్య, బాబా చారి, దేవేంద్ర, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీ దెబ్బేట అనిల్, పీసీసీ సభ్యుడు దబ్బేట రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా తిరుమలాపురం, నైన్ పాక గ్రామాలలో మండల అధ్యక్షు డు గూట్ల తిరుపతి, అధికార ప్రతినిధి కిష్టయ్య లు వేరువేరుగా గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సీఎం, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఉమమహేశ్వరక్లాత్ స్టోర్ యజమాని అందె సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటి చైర్మన్ కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, దొడ్డ విజయ, తాళ్లూరి నరసింహస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, గంధం సుధాకర్, మెట్టు నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, మువ్వ వెంకటేశ్వరరెడ్డి వజ్రాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది

**నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ**

**త్వరలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభిస్తాం..**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ**



*గణపురం ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందనినిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామనిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇమ్మడి వెంకటేశ్వర్లు కు చెందిన మూడవ నెంబర్ రేషన్ షాప్ లో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని ముఖ్యంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం ప్రభుత్వం ప్రారంభించిందని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సాగునీరు విద్య వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతాంగానికి మేలు చేసే విధంగా సన్న బియ్యం పండించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో రైతులు స్పందించి 70 శాతం సన్న దాన్యం పండించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు. పేదవాళ్లకు ఇండ్ల స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు అనాధలకు కూడా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోతుందని రాబోయే రోజుల్లో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాములు , డీఎస్ఓ శ్రీనాథ్ తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, భూపాలపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడపాక శంకర్ , మాజీ వైస్ ఎంపీపీ వీడిది నేని అశోక్,మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ గౌడ్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, సుంకరి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించాలి

*గార్ల, ఏప్రిల్1 ప్రభాతవార్త:*




హైదరాబాద్‌లోని హెచ్‌సియు యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తు యూనివర్సిటీ ముందు జరిగే దర్నాకు వెళ్ళనీయకుండా పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. ధర్నాకార్యక్రమానికి వెళ్ళకుండా సోమవారం ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్భందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రశ్నిస్తున్న గొంతుకలను అరెస్టులు నిర్భందించడం అప్రజాస్వామిక చర్యఅన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల కార్యదర్శి అలవాల సత్యవతి, వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, షేక్ మౌలానా, సంగు నాగరాజు, తదితరులున్నారు.

## మున్సిపాలిటి ద్వంద వైఖరి

**ప్రజలకో రూల్...ప్రభుత్వ శాఖలకు మరో రూలా...?**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు**

*భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త*

వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయటంలో భాగంగా మున్సిపల్ శాఖ ద్వంద వైఖరి అనుసరిస్తున్నది. మున్సిపాలిటి పరిధిలోని ప్రజలకు ఒక రూల్, ప్రభుత్వ శాఖలకు మరో రూల్‌ను అమలు చేస్తుండటం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్నుల వసూలులో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటికి చెందిన అధికారులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా టీంలను ఏర్పాటు చేసింది. గత మార్చి నెలలో బకాయి పడిన రూ. 5.78 కోట్లను బలవంతంగా వసూలు చేసేందుకు కార్యాచరణ చేసింది. ఇందులో భాగంగా ఇంటి పన్నులను వసూలు చేయటం కోసం ఏర్పాటు చేసిన సిబ్బంది ఇండ్ల వద్దకు వచ్చి పన్నులు చెల్లించాలని జులుం చేయటం జరిగింది. ఇంటి పన్ను చెల్లించని పక్షంలో నల్లా కనెక్షన్ తొలగిస్తామని, లేకుంటే ఆస్తి జప్తు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తూ వసూలు కార్యక్రమంను చేపట్టారు. అంతే కాకుండా మొండి బకాయిలు కలిగిన 1271 మందిని గుర్తించి వారికి నోటీసులను సైతం జారీ చేశారు. అందులో సుమారు 800 మందికి పైగా ఇంటిపన్ను చెల్లించినట్లు తెలిసింది. ఇంటి పన్ను పన్ను వసూలు చేసే ఉద్యోగుల తీరుపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, అందుకు బిన్నంగా ప్రభుత్వ కార్యాలయాల భవనాల నుండి ఇంటి పన్నును వసూలు చేయటంలో నిర్లక్ష్యం చేయటం పట్ల ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో సింగరేణితో పాటు ఇతర జిల్లా కార్యాలయాలకు చెందిన 1209 భవనాలు ఉండగా బకాయిలు రూ. 55 లక్షలు ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ శాఖలకు చెందిన భవనాల నుండి ఇంటి పన్నును వసూలు చేయటంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నలు వస్తున్నాయి. పట్టణ ప్రజల నుండి బలవంతంగా వసూలు చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాల బకాయిల విషయంలో ఎందుకు ముందుకు సాగటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖలకు ఒక రూల్, పట్టణ ప్రజలకు ఒక రూల్ ఉండటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఒకే మున్సిపాలిటిలో రెండు విధానాలు అమలు కావటం కారణం మున్సిపాలిటి పరిధిలో ఓ అధికారి అని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటి పాలక వర్గం లేకపోవటంతో ఆ అధికారి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# పేదోడి కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్1,ప్రభాతవార్త:*
రాష్ట్రంలో ప్రతి పేదోడి కడుపునింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని మండలంలోని పర్వతగిరి గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కొ హామిని నెరవేరుస్తూ వస్తుందని అన్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే అవి పక్కదారి పట్టేవని ఇప్పుడు అలా కాదని సన్నబియ్యం ప్రతి ఒక్కరు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్‌వో, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

## హెచ్‌సియు భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి

*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:*



హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సిపిఎం నాయకులను మహబూబాబాద్‌లో ముందస్తు అరెస్ట్‌లు చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ యూనివర్సిటీలోకి బుల్డోజర్లను అక్రమంగా తీసుకెళ్లి పనులు చేస్తున్న క్రమంలో విద్యార్థుల ర్యాలీలు, ధర్నాలతో యూనివర్సిటి అట్టుడుకుతుందన్నారు. విద్యార్థులపై లాఠీచార్జీ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులు భవిష్యత్ తరాల కోసం పోరాటం చేస్తున్నారని విద్యార్థుల ఉద్యమానికి సిపిఎం మద్ధతు తెలుపడంతో సిపిఎం నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్‌లు చేస్తున్నారని ఇది హేయమైన చర్య అన్నారు. వెంటనే హెచ్‌సియు వేలంపాటను ఆపకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అరెస్ట్ అయినవారిలో సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, రావుల రాజు, చిపిరి యాకయ్య, హేమనాయక్, సింహాద్రినాయక్ తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్ట్‌లు హేయమైన చర్య

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్1,ప్రభాతవార్త:*




హైద్రాబాద్ హెచ్‌సియు యూనివర్సిటి భూముల వేలాన్ని అడ్డుకునే విద్యార్థులను అక్రమంగా అరెస్ట్‌లు చేయడం హేయమైన చర్య అని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నాడన్నారు. వారికి ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి విద్యార్థులపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా లాక్కొంటుందని భవిష్యత్తులో క్యాంపస్‌లో చదివే విద్యార్థులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నియంతృత్వ దోరణితో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబిలతో పనులు చేస్తున్న క్రమంలో విద్యార్థులు శాంతియుతంగా అడ్డుకోగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీచార్జి ప్రయోగించారన్నారు. యూనివర్సిటీలో మోహరించిన పోలీస్ బలగాలను వెంటనే వెనక్కి పంపాలని, విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులపై కేసులు నమోదు చేయాలని లేనియెడల పెద్దఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, ప్రకాష్, మహేందర్, సిద్దు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్1,ప్రభాతవార్త:*



సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రప్రభుత్వం ఏప్రిల్ 1నుండి సిపిఎస్‌కు బదులుగా యుపిఎస్‌ను అమలుచేయనున్న నేపథ్యంలో బ్లాక్‌డేగా ప్రకటించి నల్లబ్యాడ్జిలతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా యుపిఎస్‌ను తీసుకొచ్చి సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులపై బలవంతంగా రుద్దుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఓపిఎస్‌ను అమలు చేసి సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపు లక్ష్మికాంత్, ముబీన్ అహ్మద్, శ్రీకాంత్‌నాయక్, వీరన్న, రవీందర్‌నాయక్, రఫి, సింగు రమేష్, కిషోర్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, వీరునాయక్, వెంకట్, అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

*బయ్యారం,ఏప్రిల్1,ప్రభాతవార్త:*
మద్యం మత్తులో ఒ వ్యక్తి వీరంగం సృష్టించిన ఘటన బయ్యారం మండలం బాలాజిపేట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాము అనే వ్యక్తి మద్యానికి బానిసై అందరిని బూతులు తిడుతూ రోడ్డుపై వెళ్లే వారితో అసభ్యంగా ప్రవర్తిస్తూ పలువురు ఇండ్ల ముందుకు వెళ్లి వీరంగం సృష్టించాడు. ఏం చేసుకుంటారో చేసుకోండి నన్ను ఎవరు ఏం చేయలేరంటూ స్థానికులను భయబ్రాంతులకు గురిచేశాడు. సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బయ్యారంలో వింత వ్యాదితో మరణిస్తున్న గొర్రెలు

*బయ్యారం,ఏప్రిల్1,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో వింత వైరస్‌తో గొర్రెలు చనిపోతున్నా యని యాదవులు వాపోతున్నారు. గొర్రెలు, మేకలే జీవనాధారంగా అప్పులు చేసి గొర్రెలను కొనుగోలు చేసి తీరా నోటికాడికి వచ్చే సమయంలో సుమారు 50శాల్తీలు మరణించడంతో రూ.5లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పశువైద్యులు సరిగా పట్టించుకోవడం లేదని, వ్యాది నిర్ధారణ కాక, ప్రభుత్వ మందులు ఇవ్వకపోవడంతో గొర్రెలు మరణిస్తున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి వ్యాది నిర్మూలన చేయాలని, జీవాలే జీవనాధారంగా బ్రతుకుతున్న మాకు నష్టపోయిన జీవాలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## సన్నబియ్యం పథకం పేదలకు వరం

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,ఏప్రిల్1,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరం అని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పెద్దులయ్య చౌకధరల దుకాణం షాప్ నెంబర్ 7లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రతి రేషన్‌కార్డులో ఉన్న ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చేనెలలో కొత్తరేషన్‌కార్డులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకుండా గాలికొదిలేశారన్నారు. ఆర్డివో కృష్ణవేణి మాట్లాడుతూ బయ్యారం మండలంలో 14537మంది లబ్ధిదారులు ఉండగా వారికి 2,68,862కేజీల సన్నబియ్యం చౌకదుకాణాల్లో అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయ, పాక్స్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, రేషన్‌డీలర్లు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

*మరిపెడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:*
చేనేత కార్మికులను ఆదుకొని వారికి ఆర్థికసాయం అందించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో దుస్స బాబు తయారుచేస్తున్న చేనేత బట్టలను మగ్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులు పడిపోవడంతో నేత కార్మికులు జీవనోపాది కోల్పోయి సూరత్, భీమండి ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. కులవృత్తిని కోల్పోయిన వారికి ప్రత్యమ్నాయ మార్గాన్ని చూపించాలని కోరారు. అర్హత గల చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, బాణాల రాజన్న, ఉప్పలయ్య, లచ్చయ్య, వెంకన్న, వీరేంకులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం

*కురవి,ఏప్రిల్1,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదోడు సన్నబియ్యం కడుపునిండ తినాలనే లక్ష్యంతోనే ఈ పథకాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజేందర్, వేణుగోపాల్‌రెడ్డి, రామునాయక్, గార్లపాటి వెంకటరెడ్డి, మోహన్‌రావు, బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, సక్రునాయక్, శరత్, శ్రీధర్, లక్ష్మయ్య, వీరన్న, ఆనంద్, చందులాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిన రైతులను ఆదుకోవాలి

తొర్రూరు,ఏప్రిల్ 01,ప్రభాతవార్త

,రైతులు పండించిన వరి పంటకు నీళ్ల అందక పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడ రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని కంఠాయపాలెం శివారు కస్నా తండాలో నీళ్ల లేక పంటలు ఎండిపోయిన పొలాలను బిజెపి ప్రతినిధి బృందం పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వ్యవసాయం మీద అవగాహన లేక పోవడం వల్ల



నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్ట పోతుందని విమర్శించారు.సరియైన సమయంలో సాగు నీళ్ల విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పాడుతున్నాయన్నారు .కావున వెంటనే ఎమ్మెల్యే ప్రభుత్వ చొరవతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 50 వేల చొప్పున నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.యశస్విని రెడ్డి రైతుల గురించి వారి సమస్యల పరిష్కారం కోసం శాసన సభలో మాట్లాడలేదని అన్నారు.రైతులకు న్యాయం చేసే వరకు బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,అర్బన్ పార్టీ అధ్యక్షులు రాజేష్,జిల్లా,మండల నాయకులు రంగు రాములు,మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్,పల్లె కుమార్ ,రచ్చ కుమార్, నవీన్ రెడ్డి, సురేష్, అనిల్,కాగు నవీన్, సుధాకర్, సంతోష్,భాస్కర చారి,మహేష్,శ్రీకాంత్,సురేష్ పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నర్సింహులపేట,ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఎం మండల నాయకులు ఎ సోమిరెడ్డి,మందుల యాకుబ్ అన్నారు.మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఎస్‌సియు భూములను ప్రభుత్వం అక్రమంగా వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేఖంగా పార్టీ కార్యకర్తలు వెళ్ళకుండా ముందస్తు అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేసన్‌కు తరలించడం సరికాదన్నారు.అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.



# అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

నెల్లికుదురు,ఏప్రిల్ 1, ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని ఎస్‌సియూ భూములను ప్రభుత్వం అక్రమంగా అమ్ముకోవాలనే నిర్ణయానికి వ్యతిరేఖంగా,విద్యార్థులకు మద్దతు ప్రకటించేందుకు వెళ్ళకుండా అడ్డుకుని స్థానిక పోలీసులు అడ్డుకుని మంగళవారం పోలీసులు పోలీసు స్టేషన్లో నిర్భందించడం సరికాదని అరెస్టు ఐన సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు,నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్‌లు డిమాండ్ చేశారు.



# చారిత్రాత్మక పథకం సన్నబియ్యం



నెల్లికుదురు,ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భారత దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బిపిఎల్ కుటుంబాలకు సన్న బియ్యం అందించడం ఓ చారిత్రాత్మక పథకమని స్థానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుఖానాల ద్వార అందచేస్తున్న సన్నబియ్యం పథకాన్ని మండలంలోని ఆలేరు గ్రామంలో జిల్లా సివిల్‌సప్లై అధికారి ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నా ఆలోచించకుండా కేవలం పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగాలి,ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యే ఇలా బలిసినోల్లు తినే సన్నబియ్యాన్ని ప్రభుత్వం పేదలకోసం ఇవ్వాలనే దృఢసంకల్పంతో సన్నబియ్యం పథకాన్ని



ప్రారంభించి అందిస్తుందన్నారు.ఉచిత విద్యుత్,సన్నబియ్యం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తు ఇలా అనేక సంక్షేమాలను అందిస్తున్న కాంగ్రెస్‌కు ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి మద్దతు తెలిపి గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిడిఓ బాలరాజు,తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్లు కాలేరు మల్లేషం,తూళ్ళ నరేందర్,యాక సాయిలు,నాయకులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,యాకసాయిలు,ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,గౌస్‌పాష,జిపి కార్యదర్శి మణిదీప్‌లతోపాటు మాజీ ప్రజాప్రతినిదులు,పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు రాజేష్,ఆలేరు డీలర్లు బాదం ఉప్పలయ్య,సోమ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** మనం పండించిన వడ్లను మనమే తినాలని సిఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకానికి పురుడు పోశారని,ఈ పథకం పేదోని గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.రాష్ట్ర పరిస్థితి ఆర్థికంగా బలహీనంగా ఉన్నా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కాస్త,అటు ఇటైనా అమలు చేసుకుంటూ పోతుందన్నారు.కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అనుక్షణం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.అనంతరం ఇనుగుర్తి గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి ఇటీవల హైద్రాబాద్‌లో ఆరోగ్య సమస్యతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపద్యంలో వారి ఇంటి వద్దకు వెళ్ళి యోగక్షేమాలను తెలుసుకున్నారు.కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు



కూరెల్లి సతీష్,తహశీల్దార్ దామోదర్,ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము,జిల్లా నాయకులు అశోక్,చిన్నాల కట్టయ్య,మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత,బైరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని రేషన్ వినియోగదారులు వినియోగించుకోవాలని స్థానిక తహశీల్దార్ నాగరాజు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని గుండాల భిక్షం రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కిన్నెర యాకయ్య,సూపరిన్‌డెంట్ సుధాకర్,ఆర్ఐ అఖిల్,జిపి కార్యదర్శి వెంకటేశ్వర్లు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ,నాయకులు అల్వాల శ్రీనివాస్,ఎర్రనాగి వెంకన్న,రవి,డీలర్ల సంఘం అధ్యక్షులు గడ్డి



వెంకట్‌రెడ్డి,సోమిరెడ్డి,విజయ,ప్రభాకర్,రామ్మూర్తి,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడూరు :** రాష్ట్రంలోని ప్రతి పేదవాని కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రార్టీ ప్రధాన లక్ష్యమని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని గ్రామపార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరంలాంటిదన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున అందించనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలన్న సంకల్పంతో సిఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నాగేష్, పిల్లి వీరన్న, జంగిర్‌పాషా, సీనియర్ నాయకులు కొత్త శేఖర్, దొంగరి నర్సయ్య, గాడిపల్లి అనిల్, గంధసిరి ఉపేందర్, పట్ల కిరణ్, డీలర్ సత్యనారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

**తొర్రూరు :** పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే



మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకంను ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల జీవితల్లో వెలుగులు నిపేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందని అన్నారు.దానిలో భాగంగానే ఉచిత సన్నబియ్యం పథకం తీసుకువచ్చిందని దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు పేద ప్రజలు ఆకలికి గురి కాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా అమలు అయ్యేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు జరిగిన సహించేది లేదని హెచ్చరించారు.పేద ప్రజలందరూ కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని అన్నారు.లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యానాయక్,నాయకులు విజయపాల్ రెడ్డి,లాక్యానాయక్,మండల,గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## సన్నబియ్యం, కళ్యాణలక్ష్మి పంపిణి

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం ఆయన గూడూరులో లాంఛనంగా ప్రారంభించారు. ఈమేరకు గూడూరులోని రేషన్ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 30వేల పైచిలుకు పేద కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పొందే అవకాశం లభిస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరమన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం వల్ల పిడిఎస్ బియ్యం దళారుల చేతికి పోయే అవకాశం ఉండబోదన్నారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో బియ్యాన్ని రేషన్‌కార్డుదారులకు ఎమ్మెల్యే లాంఛనంగా అందజేసారు. ఇదిలా ఉండగా మండలంలో 146 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కుల పంపిణీని కూడా ఎమ్మెల్యే సంబంధిత లబ్దిదారులకు ఇదే వేదిక మీద అందజేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, తహసిల్దార్ శ్వేత, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కొమ్మాలునాయక్, బొల్లికొండ మధు, యాకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

కేసముద్రంలో దర్గా నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు రోడ్డు మరమ్మతుల పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వెంకన్న వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గా నుండి అంబేడ్కర్ సెంటర్ వరకు రోడ్డు గుంతలమయంగా మారి అధ్వాన్నంగా తయారైందని, ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఈ అసౌకర్యాన్ని తొలిగించేందుకు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు. అదేవిధంగా కేసముద్రం పిహెచ్‌సిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచే పనులు కూడా వెంటనే చేపట్టాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పెన్షన్ల మొత్తాన్ని వెంటనే పెంచాలన్నారు. కొత్తగా పెన్షన్ల కొరకు పెట్టుకున్న ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ పాల్గొన్నారు.

# రామాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట వేడుక

*గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి గ్రామంలోని రామాలయంలో నూతనంగా ధ్వజస్థంభ ప్రతిష్టతో పాటు నవగ్రహ విగ్రహాల ఏర్పాటు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇందుకొరకు ఈనెల 4 శుక్రవారం రోజు ముహూర్తం ఖరారు చేసారు.



గ్రామంలో దశాబ్దకాలం క్రితం నిర్మించిన రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ధ్వజస్థంభం శిథిలదశకు చేరుకోవడంతో దాని స్థానంలో పూర్తిగా శిలతో తయారు చేసిన ధ్వజస్థంభాన్ని ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల విగ్రహాలకు కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇందుకొరకు మంగళవారం నుండి పూజా కార్యక్రమాలు చేపట్టి ప్రతిష్టాపన వేడుకకు శ్రీకారం చుట్టారు. ధ్వజస్థంభాన్ని కూడా తెప్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు స్థానికులు తెలిపారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

*నడికూడ, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :*

పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వానికి నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.సన్న బియ్యం పంపిణీ రేషన్ షాపుల వద్ద ప్రారంభించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం గ్రామ కమిటీ అధ్యక్షులు మారం దేవేందర్ రెడ్డి అద్యక్షన ఏర్పాటు చేయగా గ్రామ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నం మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య, మార్క తిరుపతి గౌడ్,నారగానీ భద్రయ్య,మాట్ల రమేష్, కోటి, మొగిలి, బద్రి, శ్రీనివాస్, రఘుపతి రెడ్డి, రమేష్,సర్వశమమ్ పాల్గొన్నారు.



# మంద అపూర్వకు గ్రూప్‌వన్ ఫలితాలలో 15వ ర్యాంక్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో రాష్ట్రస్థాయి 15వ ర్యాంకును మంద అపూర్వ ఉద్యోగం చేస్తూ సాధించారు. మంద అపూర్వ యూపీఎస్సీ సివిల్ సర్వీస్‌లో ఉద్యోగం సాధించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ప్రస్తుతం బొంబాయిలో పనిచేస్తున్నారు. మంద అపూర్వ తండ్రి ఆచార్య మంద అశోక్ కుమార్ అర్థశాస్త్ర విభాగంలో కాకతీయ యూనివర్సిటీలో పనిచేసి రిటైర్డ్ అయ్యారు. తల్లి రజనీ దేవి భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. మంద అపూర్వ తొలి ప్రయత్నంలోనే 15వ ర్యాంక్ (513.5 మార్కులు) సాధించడం పట్ల పలువురు అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.



# డాక్టరేట్ పట్టా అందుకున్న ఖాజాహస్సెన్

*బచ్చన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన మహమ్మద్ అబ్బాస్ కుమారుడు ఖాజా హసన్ గురునానక్ కు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో 13సంవత్సరాలుగా మాథెమాటిక్స్ టీచింగ్ చేస్తూ తమిళనాడులోని అన్నమలై యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన ఖాజా హసన్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగొని బాలకిషన్ గౌడ్, జిల్లా బుచ్చయ్య, లయన్స్ క్లబ్ నార్త్ రీజియన్ చైర్మన్ ఈదులకంటి ప్రతాపరెడ్డి, గుర్రం బాలరాజు, చిమ్ముల సుధాకర్‌రెడ్డి, ఖాజా మోహినుద్దీన్, రాపెల్లి సదానందం, ఆల్వాల రాజు, పాల్గొన్నారు.






# ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి చత్తీఘడ్ లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి : న్యూ డెమోక్రసీ

*కొత్తగూడ ఏప్రిల్ 01 ప్రభాతవార్త*

చతిస్గడ్ లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి ఆపరేషన్ కాగర్ నిలిపివేయాలని కోరుతూ ఏప్రిల్ 8న ధర్నా చౌక్ ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద జరిగే ప్రజా ధర్నా గోడ పత్రికలను మంగళవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బుర్క వెంకటయ్య మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట మద్యభారతంలో ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని,చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నారని, ఈ హత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి



జాతిని స్వదేశీ విదేశీ కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఆదివాసి ప్రజలను హతమారుస్తున్నారనివారు అన్నారు. ఈ యొక్క విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఆలోచనపరులు ఖండించాలని వారు కోరారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కలిసి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న రాష్ట్ర రాజధాని హైదరాబాదు మహానగరంలో ధర్నా చౌక్ (ఇందిరాపార్క్) వద్ద ప్రజా ధర్నాను తలపెట్టింది ఈ ధర్నాలో పాల్గొని మధ్య భారతంలోని ఆదివాసి ప్రజానీకం జల్ జంగల్ జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షి ంచుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటాలపై క్రూర మారణకాండను నిరసిద్దామని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఆదివాసి గిరిజన ప్రజలపై బిజెపి మోడీ అమిత్ షా సాగిస్తున్న నిర్బంధకాండని ప్రతి ఒక్కరూ ఖండించాలని వారు కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బూర్కా బుచ్చి రాములు, పసునూరి రాజమల్లు, యాదగిరి యుగంధర్,గజ్జి సోమయ్య, సువర్ణపాక పుల్లక్క, తాళ్ల పెల్లి ప్రభాకర్, రామ్ సింగ్, జామ్లా, బద్రాజీ, సత్యం, తదితరులు

# యేదేచ్ఛగా మొరం దందా !

## పట్టించుకోని ఉన్నత అధికారులు

*కొత్తగూడ ఏప్రిల్ 02ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా ఎదోచ్ఛగా మొరం దందా నిర్వహిస్తూ.. పేదల ను పిండేస్తున్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటూ.. చోద్యం చేస్తున్నారు. ఉన్నట్టుండి మండలంలోని మైలారం గ్రామ శివారులో ని రెవెన్యూ భూముల్లో జెసిపి నెంబర్ టీఎస్ 26 డి 0589 గల వాహనంతో అక్రమంగా మట్టిని తీస్తూ.. ఒక డాక్టర్ ట్రిప్పుకు 550 నుండి 800 వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను అడ్డం పెట్టుకొని జెసిపి వాహన దారులు వారిని మోసం చేస్తున్నారని, అంతేకాకుండా పలు విధాలుగా ఆదివాసులను మోసం చేస్తున్నారని, వాపోతు తున్నారు. ఇట్టి విషయంపై తాసిల్దార్ ను వివరణ కోరగా చేసిన పని పై విచారణ చేపట్టి చట్టరీత్య చర్య తీసుకుంటానని అన్నారు.



# భూపాలపల్లి ఏరియాకు బంగారు భవిష్యత్

**ఏరియాలో రికార్డు బొగ్గు ఉత్పత్తి**

**రానున్న రోజులలో ఆశించిన**

**మేరకు బొగ్గు ఉత్పత్తి**

**నూరు శాతం బొగ్గు రవాణాకు చర్యలు**

**ఇసుక సమస్యను**

**అధిగమించుటకు మరో ప్లాంట్**

**విలేకరుల సమావేశంలో**

**సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

*భూపాలపల్లి, ఎప్రిల్01, ప్రభాతవార్త*

అపారమైన బొగ్గు నిక్షేపాలు కలిగిన భూపాలపల్లి ఏరియాకు రానున్న రోజులలో బంగారు భవిష్యత్ ఉంటుందని, ఆశించిన మేరకు బొగ్గు ఉత్పత్తి చేయటం జరుగుతుందని సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన బొగ్గు లక్ష్యాలు, రవాణా, కార్మిక సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణ తదితర వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ప్రాంతంగా 1982లో అవతరించగా గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 37,02,292 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని, ఇందుకు విశేషంగా కృషి చేసిన అధికారులు, సూపర్‌వైజర్‌లు, కార్మికులకు అభినందనలు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో గత ఆర్థిక సంవత్సరంలో 49,60,000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 37, 02, 292 టన్నులు ఉత్పత్తి చేసి 75 శాతం నమోదు చేయటం జరిగిందన్నారు. ఉపరితల గనులలో మట్టి తవ్వకం 563.55 లక్షల క్యూబిక్ మీటర్లు చేయాల్సి ఉండగా 407.12 చేసి 72 శాతం నమోదు చేశామన్నారు. రవాణా సైతం 37.02 మిలియన్ టన్నులకు గాను 33.67 శాతం రవాణా చేశామని వెల్లడించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో భూపాలపల్లి ఏరియాలో 46,54,000టన్నుల బొగ్గును వెలికితీయాలని యాజమాన్యం లక్ష్యంగా నిర్ణయించిందని, ఇందులో భాగంగా ప్రతి రోజు రవాణా సైతం అదే స్థాయిలో చేయాల్సి ఉందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉప్పల్ రైల్వే పాయింట్ ద్వారా గణనీయంగా బొగ్గు రవాణా చేయటం జరిగిందని, నవంబర్ నుండి మార్చి వరకు 96 రేకులను రవాణా చేశామన్నారు. రానున్న రోజులలో బొగ్గు రవాణా పెంచటం కోసం ఉప్పల్ పాయింట్ వద్ద అదనంగా 300 మీటర్ల ట్రాక్ నిర్మాణంతో పాటు వేయింగ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రతి రోజు 15,000 టన్నులను రవాణా చేసే అవకాశం ఉందన్నారు.



**ఉత్పత్తి పెంపుకు ప్రణాళికలు.....**

భూపాలపల్లి ఏరియాలో బొగ్గు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి శాతంను పెంచటం కోసం చర్యలు చేపట్టడం జరిగిందని జీఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేటికే ఓసీపీ 02లో నాలుగు పంచ్ ఎంట్రీలను ఏర్పాటు చేసి ఏడాదికి అదనంగా 6 లక్షల టన్నుల బొగ్గును వెలికితీయాలని సంస్థ భావిస్తుందన్నారు. అండర్ గ్రౌండ్ గనులలో డీఫిల్లరింగ్ సమస్యను అధిగమించటం కోసం అదనంగా మరో పీఓపీ ప్లాంట్ కోసం టెండర్ పిలవటం జరుగుతుందని, అదే విధంగా కేటిపిపి నుండి బాటం యాష్‌ను రవాణీ చేసి డిఫిల్లరింగ్ చేయటం ద్వారా ఇసుక సమస్యను తీర్చటం జరుగుతుందన్నారు. కుదూర్‌పల్లిలో సింగరేణి లీజుకు తీసుకున్న ప్రదేశం నీటితో ఉందని, అందుకు ప్రత్యామ్నాయంగా పెదనపల్లి గ్రామ సమీపంలో మరో 100 హెక్టార్లను లీజుకు తీసుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే తాడిచర్ల బ్లాకు 2లో అన్వేషణ విభాగం ద్వారా బోర్స్ వేసి నిక్షపాల గుర్తింపు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని మరో రెండేళ్లలో అనుమతులు వస్తే ఉత్పత్తి చేస్తామన్నారు. పివిఎన్ఆర్ ఓసీపీ విషయంలో కేంద్రం నుండి అనుమతులు రావాల్సి ఉందని, ఈ విషయంలో సింగరేణి అన్ని కోణాల్లో వేగవంతం చేశామని త్వరలో అనుమతులు వస్తాయని ఆశించారు.

**మహిళా ఉద్యోగులతో బొగ్గు ఉత్పత్తి.....**

సింగరేణి సంస్థ ప్రయోగాత్మకంగా భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో మహిళా ఉద్యోగులతో జనరల్ షిఫ్టులో బొగ్గు ఉత్పత్తి చేయటం కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని, ఇందుకు సీఎండీ మార్గదర్శనం చేస్తున్నారని జీఎం వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలో 18 మంది మహిళా సూపర్‌వైజర్‌లుండగా 115 మంది జనరల్ మజ్దూర్‌లు ఉన్నారని, గనిలో జనరల్ షిఫ్టులో ఉత్పత్తి చేయటం కోసం ఇప్పటికే శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అంతే కాకుండా మహిళా బదిలీ వర్కర్‌లతో రూఫ్ బోల్టింగ్ తయారీ చేయటం కోసం భూపాలపల్లి ఏరియాలో వర్క్‌షాపును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**గత మార్చి నెలలో 80 శాతం ఉత్పత్తి ......**

భూపాలపల్లి ఏరియాలో గత మార్చి నెలలో 6.39 లక్షల టన్నులకు గాను 5.14 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 80శాతం నమోదు చేయటం జరిగిందని జీఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా రవాణా లక్ష్యం 6.39 లక్షల టన్నులు కాగా 61 శాతం అనగా 3.89 లక్షల టన్నులు చేయటం జరిగిందన్నారు. గత నెలలో కేటికే ఓసీపీ 2లో 19.39 లక్షల క్యూబిక్ మీటర్లు ఓబీ చేయాల్సి ఉండగా 62.56 చేయటం జరిగిందని, అదే విధంగా కేటికే ఓసీపీ 03లో 17.02కు 54.89 చేశారన్నారు.గత నెలలో కేటికే 1లో 21000 టన్నులకు 16279, కేటికే 5లో 20500కు 15533, కేటికే 6లో 14800కు 10339, కేటికే 8లో 22900కు 15730 టన్నులు కేటికే ఓసీపీ 2లో 180000కు 216012, కేటికే ఓసీపీ 03లో 380000కు 240456 టన్నుల ఉత్పత్తి చేశామన్నారు. సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులు ఇతర దేశాలకు వెళ్లటం కోసం యాజమాన్యంకు 45 రోజుల ముందు సెలవు ధరఖాస్తు చేసుకొని అనుమతి అనంతరం వెళ్లాల్సి ఉందని, లేని పక్షంలో చార్జిషీట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి ఏరియాలో కార్మికుల సౌలభ్యం కోసం రెండు బ్యారక్స్‌ను కలపి ఒకే క్వార్టర్ చేయాలని యాజమాన్యం యోచిస్తుందని త్వరలో అటు దిశగా పనులు చేపట్టి కార్మికులకు అప్పగించటం జరుగుతుందని అన్నారు. వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు పని స్థలాల వద్ద చలువ పందిళ్లు, ఏసీలు, త్రాగునీరు, బట్టర్ మిల్క్ వంటి సదూపాయాలను కల్పించామని జీఎం రాజేశ్వర్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో సింగరేణి అధికారులు వెంకట్రామిరెడ్డి, జోతి, బిక్షమయ్య, రవికుమార్, అరుణ్‌కుమార్, సీజే సురేఖ, కావూరి మారుతి, గుండు రాజు, శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓసిపిని సందర్శించిన జెన్కో సీఎండి సందీప్ కుమార్ సుల్తానియా

*మల్హర్ రావు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల (కాపురం) గ్రామాలలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఎమ్మార్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనులను టీఎస్ జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఎండి గని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి పూర్తి స్థితిగతులను పరిశీలించారు. గనిలో పాటిస్తున్న భద్రత ప్రమాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల అధికారులను అభినందించారు. ఇదిలా ఉండగా తాడిచర్ల డేంజర్ జోన్ లోని ఇండ్లను వ్యూ పాయింట్ వద్ద నుంచి పరిశీలించిన జెన్కో సీఎండి త్వరలోనే పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. జెన్కో సిఎండి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాటారం డిఎస్పి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి, సీఈఓ డిఎల్ఆర్ కె ప్రసాద్, ఏ ఎమ్ ర్ వైస్ ప్రెసిడెంట్లు విశ్వనాథరాజు, శ్రీధర్, జెన్కో డైరెక్టర్ లక్ష్మయ్య కేటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, జెన్కో ఏజెంట్ జీవకుమార్, జిఎం మోహన్ రావు , అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కె ఎస్ ఎన్ మూర్తి, జెన్కో, ఏఎంఆర్ అధికారులు పాల్గొన్నారు.



## బెట్టింగ్ యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బెట్టింగ్, గేమింగ్ కి అలవాటు పడి**

**యువత ప్రాణాల మీదకు**

**తెచ్చుకోవద్దు**

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక



కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## సన్నబియ్యం పథకం పకడ్బందీగా అమలు జరుగాలి

*కురవి,ఏప్రిల్1,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పకడ్బందీగా అమలు జరుగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కురవి మండలంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి పంపిణీని పరిశీలించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు సునిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## తెల్లరేషన్‌కార్డులపై సన్న బియ్యం పంపిణీ

రఘునాథపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామంలో ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రజల ఆరోగ్యరక్షణ కోసం ఉగాది కానుకగా రేషన్‌షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అది మంచి నిర్ణయమని ప్రజల నుండి మంచి ఆదరణ ఉందన్నారు. ప్రజాప్రభుత్వం ప్రజలకోసం మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పగిడిపాల అశోక్, మాజీ సర్పంచ్ నలుగురి ఉపేందర్, మాజీ వార్డ్ మెంబర్ పొన్నంకుమార్, సేరి సోమిరెడ్డి, భాష పాకకుమార్, మంతపురి అనిల్, కన్న సోమయ్య, మల్కాపురం అశోక్, బత్తిని సతీష్, దాసరి భాస్కర్, కళావతి, గ్రామ ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పేదల సంతోషమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

రఘునాథపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చీమల కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని మంగళవారం గ్రామంలోని రేషన్ షాపుల వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా చీమలకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యమని, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేసి వారు సంతోషంగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందన్నారు. కార్యక్రమంలో మంద రమేష్, జీడికొండ రాజకుమార్, ముప్పిడి శ్రీధర్, అల్లిబిల్లి కృష్ణ, మేడిపల్లి వెంకన్న, చిటకోయిల హరీష్, మంగు రామకృష్ణ, బక్కరాజు, దేవరాయ సతీష్, కార్తీక్, సారయ్య, తాడూరు నరసయ్య, ఆలేటి రాములు, అల్లిబిల్లి నర్సయ్య, మస్సీ జ్యోతి, పానుగంటి సరిత తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ట్రాక్టర్ బోల్తాపడి ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మంగళవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఓ అడ్తి వ్యాపారి ట్రాక్టర్ మొక్కజొన్న ధాన్యం కోసం గొల్లపల్లి గ్రామానికి వెళ్లిందన్నారు. ధాన్యం నింపుకొని వస్తున్న క్రమంలో ఖాదర్‌పేట చెరువు కట్టవద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడిందన్నారు. ఈ ప్రమాదంలో కుండె సురేష్‌తో పాటు కూస సూరయ్యలకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. ప్రమాద ఘటన చూసిన పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తృటిలో మిగతా వారు ప్రమాణాలతో బయటపడ్డారన్నారు. వెంటనే గాయాలైన వారిని చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంగపతిరావు

గార్ల, ఏప్రిల్1 ప్రభాతవార్త:



నిత్యం ప్రజల మద్యనే తిరుగు బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా పోరాడుతు, తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా నిస్వార్థంగా సేవలందించిన మహనీయుడు, ఆశాజ్యోతి సిపిఎం మొదటి తరం సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, అన్నారు. మహనీయుడి 24వ వర్థంతి సందర్బంగా మంగళవారం సీనియర్ నాయకులు, మండలపార్టి ఆద్వర్యంలో స్థానిక మంగపతిరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పార్టిమండల కార్యదర్శి అలవాల సత్యవతి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఉన్నత కుటుంబంలో పుట్టి చిన్నతనం నుండియే కమ్యూనిస్టు సిద్దాంతాలను నమ్మి పార్టి బలోపేతానికి ఎంతగానో కృషి చేవారన్నారు. నిరుపేద విద్యార్థులను అక్కున చేర్చుకొని తననివాసంలోనే వారికి భోజనంతో పాటు వసతి కల్పించి ఎందరికో చదువులను చెప్పించి ఉన్నత భవిష్యత్‌ఉ అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకొని వాటి సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, ఉమ్మడి గోవిందు, మల్లెల నాగమణి, చింత ఎల్లయ్య, బాగం లోకేశ్వరావు, అలవాల రామకృష్ణ, కుంట రామకృష్ణ, గుండేటి వీరభద్రం, ప్రజా సంఘాల నాయకులు వంగూరి కొండయ్య, నాగేశ్వరావు, కందునూరి ఉమా మహేశ్వరావు, సుజాత, ఉమావతి, సంగు నాగేంద్రపవన్ కుమార్, నవీన్, ఉపేందర్, నరేష్, వీనిత్, వెంకటేష్, రణదీర్, తదితరులున్నారు.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

**-32లీటర్ల నాటుసారా స్వాదీనం,**

**800లీటర్ల బెల్లం పానకం ద్వంసం,**

**9మందిపై కేసు నమోదు**

గార్ల, ఏప్రిల్1 ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషనన పరిధిలోని మండలంలో గార్ల, మర్రిగూడెం, తిర్లాపురం, బుద్దారం గ్రామాలలో మంగళవారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ , డిటిఎఫ్ మహబూబాబద్ టీంలు సంయుక్తంగా మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ జి. చిరంజీవి ఆద్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు విసృతంగా దాఢులు నిర్వహించారు. ఈసందర్బంగా సిఐ మాట్లాడుతు నాటు సారాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ నిషేదిత నాటుసారా స్థావరాలపై దాఢులు నిర్వహించడం జరిగిందని, అందులో 9మందిపై కేసులు నమోదు చేసి 32లీటర్ల నాటుసారా స్వాదీనం చేసుకొని, 800లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడైన నాటు సారా తయారు చేసిన అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు జి. చంద్రశేఖర్, అశోక్, కిరిటి, హెడ్‌కానిస్టేబుల్స్ మధు, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యాదగిరి, అశ్విని, శేఖర్, వెంకన్న, నర్సింగరావు, తదితరులున్నారు.

## ప్రతిఒక్కరు సన్నబియం పంపిణి సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, ఏప్రిల్1 ప్రభాతవార్త:



పేదవాడి ఆర్ధిక అభ్యున్నతియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్‌షాపుల ద్వారా అందించే సన్న బియ్యం పంపిణిలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని తహశీల్దార్ కృష్ణవేణి, నాయకులతో కలిసి పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్బంగా ఆయన మాట్లాడుతు తెల్లరేషన్ కార్డులున్న ప్రతి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పూనుకుందన్నారు. రాష్ట్రంలో రేషన్‌కార్డుల ద్వారా పేదవాడికి సన్నబియ్యం పంపిణి చేయాలనే సంకల్పంతో సన్నరకం వడ్లు పండించాలని రైతు పండించిన సన్నం రకాలకు మద్దతు ధరతో పాటు 500రూ.లు బోనస్ అందించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని, ఏప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులున్న ప్రతి ఒక్కరికి సన్నం బియ్యం అందేలా, దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణవేణి, డిప్యూటి తహశీల్దార్ సంజీవ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మేజర్‌గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల రెవిన్యూ అధికారులు, నాయకులు భూక్య నాగేశ్వరావు, శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, చిలకబాబు, రేషన్ డీలర్లు, లబ్దిదారులు, తదితరులున్నారు.

## ఏరియా జీఎంను సన్మానించిన సీఎంవోఏఐ ఏరియా కమిటీ సభ్యులు

రుద్రంపూర్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజును కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు అందరూ కలిసి సన్మానించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరంలో మన ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి మన ఏరియాను నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోగలిగామని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి కృషిచేయాలని, సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావుతో పాటు వైస్ ప్రెసిడెంట్ రమేష్, అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ సభ్యులు పాల్గొన్నారు.

## సిల్టుతో పేరుకుపోయిన డ్రైనేజీలు

రుద్రంపూర్, ఏప్రిల్ 1 - ప్రభాతవార్త:

మండలంలోని పెనగడప పంచాయతీ శివారు మూలుగూడెంలో నూతనంగా సైడ్ డ్రైనేజీలో సిల్టుతో నిండిపోయాయి. సింగరేని దత్తత గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా తీసిన సైడ్ కాల్వలు దుస్థితి మరింత దయనీయంగా మారింది. అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఇలానే ఉంటే రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, అధికారులు చొరవ చూపాలని గిరిజన గ్రామస్తులు కోరుతున్నారు.

## సివిల్ సర్వీసేస్ ఉద్యోగాల అవగాహన సదస్సు:

### ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి

ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 1 :

స్థానిక పింగిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు అప్టెక్ జాబ్స్ యు.పి.యసీ సివిల్ సర్వీస్ ఫౌండేషన్ కోర్స్ వారిచే కెరియర్ గైడెన్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నందు ముఖ్యంగా సివిల్ సర్వీసేస్ ఉద్యోగాలకు ఎలా చదవాలనే దాని గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి మాట్లాడుతూ విద్యార్థిని లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా సాధించాలనే దాని గురించి, చదవవలసిన మెటీరియల్ మరియు దాని ఆవశ్యకత గురించి తెలియజేశారు. కెరియర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె.లకన్ సింగ్ మాట్లాడుతూ అప్టెక్ జాబ్స్ యు.పి.యసీ సివిల్ సర్వీసేస్ ఫౌండేషన్ కోర్స్ హైదరాబాద్ సెంటర్ వారు ఇచ్చే ఇంత మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ సైకాలజీ ఉపన్యాసకులు ధర్మేందర్ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ఎలా చదవాలనే విషయాన్ని గురించి అప్టెక్ జాబ్స్ యు.పి.యసి సివిల్ సర్వీస్ కోచింగ్ వార నుండి మెటీరియల్ ను ఎలా డౌన్లోడ్ చేసుకోవాలి అనే విషయాలను విద్యార్థినిలకు కూలంకుషంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, ఐ కూ ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి అరుణ, కెరియర్ గైడెన్స్ మెంబర్స్ డాక్టర్ ప్రవీణ్ శ్యామల్, డాక్టర్ పి అరుణ, డాక్టర్ పి యుగేందర్, డాక్టర్ జి రాజిరెడ్డి, డాక్టర్ రామ్ రెడ్డి మరియు ఇతర ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు తృతీయ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.



## కర్నె రాధాకృష్ణ కు " డాక్టరేట్ " !.

శాయంపేట, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త)

తమిళనాడులోని నూరుల్ ఇస్లాం యూనివర్సిటీ నుండి కర్నె రాధాకృష్ణ డాక్టరేట్ పట్టాను పొందారు.



యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ఎన్ ఎఫిషియంట్ వీటువి అండ్ వీటుఐ కమ్యూనికేషన్ యూజింగ్ అడహాక్ నెట్వర్క్ ఫర్ ట్రాఫిక్ ఫోర్ క్యాస్టింగ్ అనే అనే అంశంపై పరిశోధన చేశారు. ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ టీకే శ్రీజ పర్యవేక్షణలో ఈ పరిశోధన కొనసాగింది. రాధాకృష్ణ రాసిన పదికి పైగా ఆర్టికల్స్ పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితమయ్యాయి. రాధాకృష్ణ ప్రస్తుతం హైదరాబాదులోని సిఎంఆర్ ఐటి కళాశాలలోని ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం రోడ్డు ట్రాఫిక్ వ్యవస్థకు అవసరమైన పరిశోధన చేసినందుకు గాను కర్నె రాధాకృష్ణ ను అధ్యాపక బృందం, బంధుమిత్రులు అభినందించారు.

## పేదవాడి కంచంలో సన్నమెతుకులు

### ఉత్సాహంగా ప్రారంభించిన నాయకులు,

### బారులు తీరిన లబ్ధిదారులు.

**హసన్ పర్తి లో తహసిల్దార్, ఎల్లాపూర్ లో సునీల్ ప్రారంభించారు.**

హసన్ పర్తి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త.

ఎన్నో ఏళ్లుగా సన్న బియ్యం రుచి చూడని, పేద ప్రజల ఆశా నెరవేరింది, ముక్కి పోయిన దొడ్డు బియ్యం పిల్లలకు పెట్టలేక, సన్నబియ్యం కొనలేక తీవ్ర అవస్థలు పడిన కన్నతల్లుల కంచంలో, సన్న బియ్యం గింజలు సవ్వడి చేయనుండడంతో, లబ్ధిదారుల కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతుంది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంతో పాటు ఎల్లాపూర్, బైరాన్ పల్లి, సీతంపేట, పెంబర్తి, సిద్దాపురం, నాగారం, మడిపల్లి, జయగిరి తదితర గ్రామాలలో ఆయా గ్రామాల నాయకులు సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. సక్రమంగా వినియోగించుకోవాలి.... తహసిల్దార్. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, పేద ప్రజల ఆకలి తీర్చుటకు ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని హసన్ పర్తి తహసిల్దార్ చల్ల ప్రసాద్ తెలిపాడు. హసన్ పర్తి 66వ డివిజన్ లోని మేకల తిరుపతి రేషన్ షాప్ వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన లబ్ధిదారులకు, రేషన్ షాపు నిర్వాహకులకు పలు సూచనలు చేశాడు. ముఖ్యమంత్రి నిర్ణయం చరిత్రాత్మకం..... సునీల్రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ పేర్కొన్నాడు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసి, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు, అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని సాహసించడం ముఖ్యమంత్రి నిబద్ధతను తెలుపుతుందని గుర్తు చేశాడు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని, ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, వింజమూరు వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రభాకర్, పెద్దమ్మ నరసింహారాములు, వీసం సురేందర్ రెడ్డి, గొర్రె రమేష్, బల్సుకురి శ్రీనివాస్, మేకల ఆనంద్, జన్ను రవీందర్, కోడెల మురళి, తాళ్ల మధు, గంగాధర్, పెద్దమ్మ సురేష్, బుల్లెమ్మ, బోడ కిషోర్, రాజు, బోడ బాబు, పెంబర్తిలో మాజీ సర్పంచ్ పూల కుమారస్వామి, రాజభద్రయ్య, తాళ్లపల్లి కుమారస్వామి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం ఇవ్వడం ఘనత బిజెపి దే.....

### మండల పార్టీ బిజెపి అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమావేశంలోమాట్లాడారు వారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో రేషన్



షాపు నుండి సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అందించడం ఆనందదాయకమని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం ఆనందదాయకమనీ కేంద్ర ప్రభుత్వమే గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలకు అన్ని విధాల సహకారంతో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం వచ్చేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం అందించడం జరిగిందని కనీసం రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్ ఫోటోలు పెట్టకపోవడం భాదకరమని రాజకీయ కోణంలో రేషన్ షాప్ లో వారి పార్టీ కి సంబంధించిన వ్యక్తులచే బియ్యం పంపిణీ చేయడాన్ని గమనిస్తూ జిల్లా కలెక్టర్ గారు కచ్చితంగా రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు తక్షణమే రేషన్ షాపులో ప్రధానమంత్రి మోడీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోలు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో బిజీ పాటు సీనియర్ నాయకులు ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి. సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య . ముశ్కే వెంకటేష్ యాదవ్. జనగాని కిష్టయ్య. చిదురల వెంకటేష్. నాంపల్లి అశోక్. కోడం రమేష్. ఎర్రగొల్ల రాజు ..తోట మల్లయ్య .అల్లి కుమారస్వామి .ఠాగూర్ శ్యాంసింగ్. వేల్పుల శ్రీనివాస్. బొక్కలపాటి కుమార్. పాల్గొన్నారు

## నల్గొండ పూర్వ టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సేవలు అభినందనీయం

### టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి

ఏప్రిల్ 1, ప్రభాతవార్త బాలసముద్ర :

హన్మకొండలోని టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నల్గొండ పూర్వ టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ని టిపిటిఎఫ్ కార్యకర్తలు అభినందించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా శాసనమండలిలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల, విద్యార్థుల వైపు నిలబడి శాసనమండలిలో ప్రశ్నించడం , సమస్యలను ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రమోషన్ల కోసం నిర్వహించిన అనేక ధర్నాలకు నర్సిరెడ్డి మధుతెలిపి, టెట్ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సమావేశంలో పూర్వ టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ బడిని కాపాడడానికి పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విద్యా రంగంలో ఉన్న సంక్షోభాన్ని నివారించడానికి ఉపాధ్యాయ సంఘాలతో కలిసి పోరాడుతానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నారెడ్డి కార్యదర్శి గొడిశాల రమేష్ నాయకులు పూదరి రమేష్, అంకతి లక్ష్మణ్, లకుం భాస్కర్, గుడికందుల మల్లేష్, చందర్ నాయక్ ,సదయ్య, కాలేశి కొమురయ్య, డి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ సి యూ లో విద్యార్థులపై జరిగిన దమనకాండను ఖండించిన BRS

### రాయపర్తి మండల యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి.

రాయపర్తి ప్రభాత వార్త ఏప్రిల్ 01

తెలంగాణలో పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయిప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తే గొంతులు నొక్కుతున్నారుహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులను, దాన్ని కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులను అరెస్ట్ చేయడం దారుణంతెలంగాణాలో పత్రిక స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ ను ప్రభుత్వం అణచివేస్తుందికాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అరాచకాలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలిదేశమంతా రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతు పత్రికా స్వేచ్ఛపై స్పీచులిచ్చే రాహుల్ గాంధీ తెలంగాణలో సొంత పార్టీ తీరుపై



మోనమెందుకో చెప్పాలిద్వంద ప్రమాణాలను పక్కనబెట్టి ఇకనైనా ప్రజాస్వామ్య పాలన చెయ్యాలని పార్టీకి రాహుల్ ఆదేశాలివ్వాలిఏ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ దే విజయంకేసీఆర్ సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# హెచ్‌సీయు భూముల జోలికొస్తే ప్రభుత్వ పతనం తప్పదు

## - సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర - దహనం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హెచ్‌సీయు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, హెచ్.సి.యు. భూములను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి అనంతరం మొదటి గేటు వద్ద దగ్ధం చేశారు. ఈసందర్భంగా పోలీసులకు విద్యార్థి సంఘనాయకులకు మధ్య తీవ్రమైన తోపులాట జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మొదటి గేటు ముందు ఉన్న ప్రధాన రహదారిపై గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ భూములు తమకే దక్కాలని ప్రశ్నించిన హెచ్.సి.యు. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ అత్యంత పాశవికంగా అణచివేసే చర్యలకు ఒడిగడుతున్నది. ప్రజాపాలన ముసుగులో రియల్ ఎస్టేట్ పెట్టుబడుదారి కార్పొరేట్ కంపెనీలకు యూనివర్సిటీ భూములను అప్పనంగా కట్టబెట్టే కుట్రపూరిత చర్యలను ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. హెచ్.సి.యు. విద్యార్థులపై లాఠీఛార్జీకి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకొని, అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, జరిగిన సంఘటనలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు, ఎ.ఐ.ఎస్.ఎఫ్, పి.డి.ఎస్.యు, బి.ఆర్.ఎస్.వి, యు.ఎస్.ఎఫ్.ఐ, డి.ఎస్.ఏ, పి.డి.ఎస్.యు, ఎం.ఎస్.ఎఫ్, ఎస్.ఎస్.యు, బి.ఎస్.యు, బి.ఎస్.ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, భాష బోయిన సంతోష్, బి.నరసింహారావు , బైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, మాచర్ల శరత్ చంద్ర, సుమన్, మాలోత్ రాజేష్, కె.శ్రావణ్, గణేష్, మర్రి మహేష్ , ఇ.సాయి కుమార్, ఎ.గణేష్, మచ్చ పవన్ కళ్యాణ్, శివ నాస్తిక్, గణేష్, యాదగిరి, వేల్పుల చరణ్ ,ప్రణీత్, వంశీకృష్ణ, వీరు,సూర్య కిరణ్, రంజిత్, దామోదర్, అఖిల్, రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టడం దౌర్భాగ్య చర్య

## -- జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం అత్యంత దౌర్భాగ్య చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వవిద్యాయాలు క్రియాశీలక పాత్ర పోషించాయని వారు గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు, నిరుద్యోగులకు, ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని ఆయన అన్నారు. కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడమే కాకుండా రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లోని విశ్వవిద్యాలయాల భూములను, ఇంటర్, డిగ్రీ కళాశాలకు చెందిన ప్రభుత్వ భూములు కూడా అమ్మడానికి



కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన ప్రజా సమస్యలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైన దృష్టి సారించాలని యూనివర్సిటీ భూమిలో జోలికి పోతే ఎంత పెద్ద నాయకుడైనా భూస్థాపితం కావాల్సిందే అని ఆయన హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీ అనుకుంటూనే విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి మరో పక్క ఆలోచిస్తున్నాడని అన్నారు. విశ్వవిద్యాలయాలలో బోధన, బోధనేతర సిబ్బంది నియమించకుండా విశ్వవిద్యాలయాల పైన రాష్ట్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. విద్యార్థులమైన లాఠీచార్జ్ చేయడం, వారిపై కేసులు నమోదు చేయడం మూలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప ప్రజల్లో మంచి పేరు రాదని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అమలు చేయలేక ప్రజల విశ్వాసం కోల్పోయారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హుజురాబాద్ లో బిసి ల దీక్షకు అఖిలపక్షం మద్దతు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

తెలంగాణ అసెంబ్లీలో బిసిలకు 42 శాతం ఆమోదం పొందినట్లుగానే పార్లమెంట్ లో కూడా బిసి బిల్లు ఆమోదిస్తే రాష్ట్రంతో పాటు దేశంలోని బిసి బిడ్డలు బలపడతారని, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిసి ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు బిసి ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన, తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిసి లకి 42 శాతం వాటాని పార్లమెంట్ లో ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బిసి ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న దీక్షకు మద్దతు ప్రకటించారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం వాటా కొరకు మన తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేసిందని, ఆ తీర్మానాన్ని ఆమోదింపచేసి 9 వ షెడ్యూల్ లో చేర్పించి మన, మన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని, పార్టీలకు అతీతంగా బిసిలు చేస్తున్న ఉద్యమాన్ని మద్దతు ప్రకటించడం శుభ పరిణామని, బిసిలు ఎన్నో ఏళ్లుగా తమ అవకాశాలు కోల్పోయి రాజకీయ సామాజిక రంగంలో వెనుకబడిపోయారని, నేటి తరం బిసిలలో పెరిగిన చైతన్యం బిసి బిల్లు సాధనకు ఉపయోగపడుతుందని, బిసిలంతా మిగతా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని ముందుకు సాగితే రాబోయే కాలం వారిదేనని పలువురు వక్తలు అన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి ఆర్థిక సహాయం అందించిన కరట్లపల్లి రమేష్

## ధన్యవాదాలు తెలిపిన కమిటీ సభ్యులు

**ప్రభాత వార్త వీణవంక**

మండలంలోని దామెర గ్రామానికి చెందిన కరట్లపల్లి రమేష్( వ్యాపారవేత్త) దామెర గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం



స్వచ్ఛందంగా పదివేల రూపాయలను అంబేద్కర్ విగ్రహ కమిటీకి అందించినట్లు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తెలిపారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన రాజ్యాంగం రాసిన రచనలు బడుగు బలహీన వర్గాలకు దారి చూపుతాయని ఆయన ఒక ప్రపంచ మేధావి అని ఆయన కొనియాడారు విగ్రహానికి సహాయం చేయడం నా అదృష్టమని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రపు ( గంప) శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి సాతూరి సదానందం కడారి జంపయ్య డాక్టర్ ప్రభాకర్ సాతూరి కుమారస్వామి వార్డు సభ్యులు రమేష్ మొదలగువారు కరేట్ల పల్లి రమేష్ కు అంబేద్కర్ సంఘం నాయకులు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డా.దనసరి అనసూయ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ సూచనల మేరకు మంగళవారం మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మూడెడ్ల రాజేందర్ ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. గ్రామానికి చెందిన ఇజ్జిగిరి గోపాల్ రూ.34,000,



గుండారపు రమణాకర్ రూ.42,000 గల చెక్కులను వారికి అందించగా ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ ఉపాధ్యక్షులు సుధాకర్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రభాకర్, పిఏసిఎస్ చైర్మన్ రమేష్, నాయకులు రాములు, జయపాల్ రెడ్డి, తానీషా, నర్సయ్య, ఐలుమల్లు, సమ్మయ్య, భద్రయ్య, పోషాలు, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ లోని రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ప్రణవ్ బాబు ని ఆలయ అర్చకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, గుండవు చరణ్ పటేల్, డాక్టర్ మోటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, మాట్లా రమేష్, తడుక శ్రీకాంత్, పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, చెరుపల్లి రామచంద్రం, కేతే రవి, మాట్ల రవి, దూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, నిగ్గుల లింగయ్య, అనిల్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

